# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 230, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం -15 - డిసెంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న

జనం రిపోర్టర్

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948





## ట్రంప్ మరో సంచలన నిర్ణయం..

## డే లైట్ సేవింగ్ టైమ్ కు స్వస్తి..

అమెరికన్లపై చాలా భారం పడుతోందన్న ట్రంప్

ఉపయోగం కన్నా అసౌకర్యమే ఎక్కువని వ్యాఖ్య

## తొలగిన అనిశ్చితి.. హైబ్రిడ్ మోడల్‌లోనే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ..!




ఈ మేరకు బీసీసీఐ, పీసీబీ అంగీకరించాయని 'ఇండియా టుడే' కథనం

పాకిస్థాన్, దుబాయ్‌లలో మ్యాచ్‌లతో హైబ్రిడ్ మోడల్‌ను ఆమోదించిన ఐసీసీ

భారత్ ఆడే మ్యాచులతో పాటు సెమీ ఫైనల్, ఫైనల్‌లకు దుబాయ్ ఆతిథ్యం

న్యూఢిల్లీ,: 2025లో పాకిస్థాన్ వేదికగా జరగనున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ విషయంలో నెలకొన్న అనిశ్చితికి తెర పడింది. హైబ్రిడ్ మోడల్‌లోనే ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఈ మేరకు బీసీసీఐ, పీసీబీ అంగీకరించాయని 'ఇండియా టుడే'లో తన కథనంలో పేర్కొంది.

## రాజ్యాంగాన్ని బీజేపీ గౌరవించడం లేదు





దేశంలో రాజ్యాంగానికి,

మనుస్మృతికి మధ్య ఘర్షణ జరుగుతోంది

లోక్‌సభలో రాజ్యాంగంపై శనివారం రెండో రోజు చర్చ వాడివేడి

**న్యూఢిల్లీ,:** లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చలో విపక్ష నేత రాహుల్‌గాంధీ పాల్గొన్నారు. ఎందరో మేధావులు కష్టపడి రూపొందించిన రాజ్యాంగాన్ని బీజేపీ గౌరవించడం లేదన్నారు రాహుల్. దేశంలో మనుస్మృతికి , రాజ్యాంగానికి పోరాటం జరుగుతోందన్నారు. లోక్‌సభలో రాజ్యాంగంపై శనివారం రెండో రోజు చర్చ వాడివేడిగా సాగింది.

## లోక్‌సభలో రాజ్యాంగంపై వాడివేడి చర్చ..




**న్యూఢిల్లీ,:** పార్లమెంటులో రాజ్యాంగంపై రెండో రోజు చర్చ కొనసాగింది. లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమాధానం ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేతలు సంధించిన ప్రశ్నలపై ఆయన సమాధానం చెప్పనున్నారు. ప్రధాని మోదీ ప్రసంగానికి ముందు లోక్‌సభలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సభా వేదికపై తన అభిప్రాయాలను వెల్లడించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వెనుకబడిన, దళిత, రైతు, యువతను అగౌరవపరుస్తోందని రాహుల్ ధ్వజమెత్తారు. అంతకు ముందు, శుక్రవారం లోక్‌సభలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రాజ్యాంగంపై చర్చను ప్రారంభించారు. దీనిపై విపక్షాల నుంచి కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందించారు. రాజ్‌నాథ్ సింగ్ గంటకు పైగా ప్రసంగించారు. అనంతరం ప్రియాంక గాంధీ మాట్లాడారు.

# గురుకులాల్లో మార్పు తీసుకొస్తున్నాం....

## ప్రైవేటు స్కూల్స్ వచ్చాక గురుకులాల ప్రభ కొంత తగ్గింది

- గురుకులాల్లో చదివి ఎంతోమంది ఉన్నతస్థానాల్లో ఉన్నారన్న సీఎం
- గురుకులాల బాట కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నామన్న సీఎం
- డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచామన్న రేవంత్ రెడ్డి
- విద్యార్థుల మీద ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు.. ఓ పెట్టుబడిః రేవంత్ రెడ్డి




చిలుకూరు: రంగారెడ్డి జిల్లా చిలుకూరులో స్కూళ్లు, హాస్టల్స్‌లో కామన్ డైట్ ప్రారంభించిన తెలంగాణ సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. గురుకులాల్లో విద్యార్థులకు సరికొత్త డైట్ ప్లాన్ అమలు చేస్తున్నట్లు సీఎం రేవంత్ ప్రకటించారు. ఇప్పటివరకు ప్రైవేట్ స్కూల్స్‌లో చదివితేనే విద్యార్థులు రాణిస్తారనే అపోహ ఉండేదని, సంక్షేమ హాస్టల్స్‌లోని విద్యార్థుల్లో విశ్వాసం పెంచేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తొలిసారి సర్వేల్‌లో సంక్షేమ పాఠశాలను ప్రారంభించారని సీఎం గుర్తు చేశారు. సర్వేల్‌లో చదివిన అనేక మంది కీలక పదవులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం 8 ఏళ్లుగా డైట్ ఛార్జీలు పెంచలేదన్న సీఎం రేవంత్, డైట్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామన్నారు. కాస్మోటిక్ ఛార్జీలు కూడా పెంచి విద్యార్థులకు అండగా ఉన్నామని భరోసా ఇచ్చారు. ఎక్కువ ఫీజులు ఉన్న ప్రైవేట్ స్కూల్స్‌లో ఎక్కువ మంది చదువుతున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆలోచించాలి. విద్యార్థుల మీద ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు.. ఓ పెట్టుబడి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే సంక్షేమ హాస్టల్స్‌పై ఫోకస్ పెట్టింది తెలంగాణ ప్రభుత్వం.

## ఏడాది పాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాధించిందేమీ లేదు

ఒకటో తేదీనే వేతనాలు ఇస్తున్నామని గప్పాలు కొడుతున్నారని విమర్శ

14వ తేదీ వచ్చినా జీతాలు రాలేదన్న హరీశ్ రావు

ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నట్లు చేస్తోన్న ప్రచారం ఆపాలన్న హరీశ్ రావు




## తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ఖరారు!

పరీక్షల తేదీలపై అధికారుల కసరత్తు

దాదాపు ఖరారైనట్లేనని అధికారుల వెల్లడి

అధికారికంగా ప్రకటన వెలువడడమే తరువాయని వివరణ




## 'అన్నదాతకు అండగా వైసీపీ' నిరసనలపై మంత్రి నాదెండ్ల మనోహర్ సెటైర్లు




వైసీపీ నాయకులు ధాన్యం బస్తాలతో వెళ్లి ఫొటోషూట్లు చేశారు

విమర్శలు గుప్పించిన మంత్రి నాదెండ్ల

వైసీపీ ప్రభుత్వ బకాయిలను కూడా చెల్లించామని వెల్లడి

చంద్రబాబు, పవన్ ఎప్పుడూ రైతుల గురించే ఆలోచిస్తుంటారన్న మంత్రి

## ఏపీలో రెడ్ బుక్ పాలన.. రాజ్యాంగంపై చర్చలో ఎంపీ గురుమూర్తి




టీడీపీ ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోతోంది

కూటమి ప్రభుత్వం కేవలం వట్టి మాటలకే పరిమితమైంది

75 ఏళ్ల ఈ రాజ్యాంగ ప్రయాణంలో ఎంతో ప్రగతి సాధించాం

# సభ్యత్వ నమోదులో టీడీపీ సరికొత్త రికార్డు సృష్టించింది

- పార్టీ సభ్యత్వ సంఖ్య 73 లక్షలకు చేరుకుందన్న ముఖ్యమంత్రి
- టాప్-5లో రాజంపేట, నెల్లూరు, కుప్పం, పాలకొల్లు, మంగళగిరి ఉన్నాయని వెల్లడి
- ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నేతలను అభినందించిన చంద్రబాబు
- పదవులు తప్ప ఊరికే పార్టీలో ఉన్నామంటే కుదరదన్న టీడీపీ అధినేత
- కొందరు పదవులు వచ్చేశాయని పార్టీని నిర్లక్ష్యం చేస్తున్నారన్న బాబు




**అమరావతి,:** సభ్యత్వ నమోదులో టీడీపీ సరికొత్త రికార్డు సృష్టించిందని పార్టీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ సంఖ్య 73 లక్షలకు చేరుకుందని చెప్పిన ముఖ్యమంత్రి.. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నేతలను ఆయన అభినందించారు. టాప్-5లో రాజంపేట, నెల్లూరు, కుప్పం, పాలకొల్లు, మంగళగిరి నియోజకవర్గాలు ఉన్నాయన్నారు. భారీగా కొత్త సభ్యత్వాలకు తోడుగా పెద్ద సంఖ్యలో యువత, మహిళల సభ్యత్వాలు నమోదైనట్లు చంద్రబాబు తెలిపారు. క్యాడర్ సంక్షేమంతో పాటు అందరి ఎదుగుదలకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో టీడీపీ సభ్యత్వ నమోదుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పేర్కొన్నారు. చంద్రబాబు ఇంకా మాట్లాడుతూ.. "పార్టీని బలోపేతం చేస్తూ ప్రజలకు


# వైఎస్ జగన్ పుట్టినరోజు.. వైఎస్సార్‌సీపీ సేవా కార్యక్రమాలు

ఈ నెల 21న రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆ పార్టీ నిర్ణయం

అన్నదాతకు అండగా కార్యక్రమం సూపర్ సక్సెస్‌కావడంతో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఫుల్ జోష్

పెంచిన కరెంటు ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ ధర్నాలకు వైఎస్సార్‌సీపీ పిలుపు

ఈ నెల 27న కరెంట్ ఛార్జీలు తగ్గించాలంటూ నిరసన



తాడేపల్లి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 21న రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆ పార్టీ నిర్ణయించింది. ఈ మేరకు పార్టీ శ్రేణులకు పిలుపునిస్తూ.. ఆ రోజు కార్యక్రమంలో అందరూ మమేకం కావాలని కోరింది. ఎమ్మెల్యేలు, పార్టీ కో-ఆర్డినేటర్లు సమన్వయం చేసుకుని.. పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులను భాగస్వామ్యం చేస్తూ, వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ నిర్దేశించింది. మరో వైపు, అన్నదాతకు అండగా కార్యక్రమం సూపర్ సక్సెస్‌కావడంతో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఫుల్ జోష్‌లో ఉన్నాయి. ఈ ఊపులోనే.. పరిపాలన పట్టించుకోని కూటమి ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా మరిన్ని పోరాటాలను చేయాలని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు ఇస్తున్నారు. పెంచిన కరెంటు ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ ధర్నాలకు వైఎస్సార్‌సీపీ పిలుపునిచ్చింది. ఈ నెల 27న కరెంట్ ఛార్జీలు తగ్గించాలంటూ నిరసన కార్యక్రమాలు నిర్వహించనుంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదలకు మరో పోరాటానికి సిద్ధమైంది. జనవరి 3న వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలోరాష్ట్రవ్యాప్తధర్నాలు నిర్వహించనున్నారు.

## ట్రంప్ మరో సంచలన నిర్ణయం..
# డే లైట్ సేవింగ్ టైమ్ కు స్వస్తి..

మొదటి పేజి తరువాయి

న్యూఢిల్లీ,: అమెరికా తదుపరి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రజలకు అసౌకర్యంగా మారిన డే లైట్ సేవింగ్ టైమ్ ను రద్దు చేయనున్నట్లు ప్రకటించారు. డే లైట్ సేవింగ్ టైమ్ వల్ల అమెరికన్లపై చాలా భారం పడుతోందని ఆరోపించారు. రిపబ్లికన్ ప్రభుత్వం ఇలాంటి వాటిని సరిచేసి ప్రజలకు మరింత సౌకర్యవంతమైన పాలన అందించేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తాను ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన వెంటనే ఈ నిర్ణయం అమలు చేయడానికి ప్రయత్నిస్తానని వివరించారు. దీంతో ఏటా రెండుసార్లు టైమ్ ను సరిచేసుకునే ఇబ్బంది నుంచి ప్రజలకు విముక్తి కలుగుతుందని, దేశంపై ఆర్థిక భారం కూడా తగ్గుతుందని ట్రంప్ వివరించారు.

డే లైట్ సేవింగ్ టైమ్ అంటే..

అమెరికా సంయుక్త రాష్ట్రాల విస్తీర్ణం చాలా ఎక్కువనే విషయం తెలిసిందే. యూఎస్ఏలోని కొన్ని ప్రాంతాలు వివిధ టైమ్ జోన్ లలో ఉన్నాయి. ఈ క్రమంలోనే పగటిపూట సమయాన్ని ఆదా చేసే ఉద్దేశంతో తీసుకొచ్చిందే 'డే లైట్ సేవింగ్ టైమ్'(డీఎస్ టీ). దీని ప్రకారం.. మార్చిలో పగటి పూట వెలుతురు ఎక్కువగా ఉన్నపుడు గడియారాన్ని ఒక గంట ముందుకు జరుపుతారు. తిరిగి నవంబర్ లో ఒక గంట వెనక్కి జరుపుతారు. దీని ఉద్దేశం పగటి సమయాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవడమే. ఏటా మార్చి రెండవ ఆదివారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో గడియారాన్ని గంట ముందుకు తిప్పి 3 గంటలు చూపించేలా మార్చుతారు. తిరిగి నవంబర్ మొదటి ఆదివారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో గడియారాన్ని 1 గంట చూపించేలా మార్చేస్తారు

# తొలగిన అనిశ్చితి..
## హైబ్రిడ్ మోడల్‌లోనే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ..!

మొదటి పేజి తరువాయి

న్యూఢిల్లీ,: 2025లో పాకిస్థాన్ వేదికగా జరగనున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ విషయంలో నెలకొన్న అనిశ్చితికి తెర పడింది. హైబ్రిడ్ మోడల్‌లోనే ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఈ మేరకు బీసీసీఐ, పీసీబీ అంగీకరించాయని 'ఇండియా టుడే'లో తన కథనంలో పేర్కొంది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) కూడా పాకిస్థాన్, దుబాయ్‌లలో మ్యాచ్‌లతో హైబ్రిడ్ మోడల్‌ను ఆమోదించిందని తెలిపింది. భద్రతా కారణాల రీత్యా పాకిస్థాన్‌లో ఆడేందుకు టీమిండియాను పంపేందుకు బీసీసీఐ నిరాకరించిన విషయం తెలిసిందే. దాంతో పీసీబీ కూడా మొదట హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీ నిర్వహణకు ససేమీరా చెప్పింది. కానీ, చివరికి దిగొచ్చి హైబ్రిడ్ మోడల్‌ను అంగీకరించింది.

హైబ్రిడ్ మోడల్ నిర్వహణలో కొన్ని కీలక అంశాలు..

టోర్నీ షెడ్యూల్ ప్రకారం మ్యాచ్‌లు పాకిస్థాన్‌లోని వేదికలపై జరుగుతాయి. అయితే, భారత్ ఆడే మ్యాచులతో పాటు సెమీ ఫైనల్, ఫైనల్‌లకు దుబాయ్ ఆతిథ్యం ఇస్తుంది. భారత్ సెమీఫైనల్, ఫైనల్ చేరితే ఆ రెండు మ్యాచ్‌లకు దుబాయ్ వేదిక కానుంది. ఒకవేళ నాకౌట్ దశకు ముందే టీమిండియా ఎలిమినేట్ అయితే మాత్రం సెమీ ఫైనల్స్, ఫైనల్ పాకిస్థాన్‌లోనే జరుగుతాయి. భారత్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇచ్చే అవకాశాన్ని కోల్పోయినందుకు పీసీబీకి ఎటువంటి పరిహారం లేదు. బదులుగా పీసీబీ 2027 తర్వాత ఐసీసీ మహిళల టోర్నమెంట్‌కు ఆతిథ్యం ఇస్తుంది. ఇంతకుముందు పాకిస్థాన్‌కు భారత్ రాకపోతే, 2026లో జరిగే టీ20 ప్రపంచ కప్‌కు తాము కూడా తమ జట్టును సరిహద్దు దాటి పంపబోమని ఐసీసీకి పీసీబీ తెలిపింది. అయితే, ఈ టోర్నమెంట్‌కు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తాయి. దాంతో పాక్ తన మ్యాచ్‌లను శ్రీలంకలో ఆడే వెసులుబాటు ఉంటుంది. ఇక ఛాంపియన్స్ ట్రోఫీ ఐసీసీ షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 మధ్య జరగాల్సి ఉంది. ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. ప్రతి గ్రూప్ నుంచి టాప్‌లో ఉన్న రెండు జట్లు సెమీ ఫైనల్‌కు వెళ్తాయి. కాగా, ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన పాకిస్థాన్, భారత్‌ల మధ్య జరిగే మ్యాచ్‌కు మొదట పీసీబీ లాహోర్‌ను వేదికగా ప్రతిపాదించింది. అది ఇప్పుడు దుబాయ్‌లో జరగనుంది.

## ఏడాది పాలనలో రేవంత్ రెడ్డి
# ప్రభుత్వం సాధించిందేమీ లేదు

మొదటి పేజి తరువాయి

**హైదరాబాద్, :** ఏడాది పాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాధించిందేమీ లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. 14 రోజులు గడిచినా ఇంకా జీతాలు రాలేదని మండిపడ్డారు. ఒకటో తేదీ నాడే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు గప్పాలు కొట్టారని, కానీ ఈ నెల 14వ తేదీ వచ్చినా అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు వేతనాలు చెల్లించలేదని విమర్శించారు. పది నెలలుగా అంగన్‌వాడీ కేంద్రాలకు అద్దెలు చెల్లించని దుస్థితి నెలకొందన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు, ఉద్యోగులను కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టు ఉత్తర్వులు ఉంటే తప్ప హక్కుగా రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా వారిని, వారి కుటుంబాలను క్షోభకు గురి చేస్తున్నారన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, రిటైర్డ్ టీచర్లు, ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు... ఇలా ఎంతోమందికి సకాలంలో వేతనాలు రావడం లేదని, దీంతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నట్లు చేస్తున్న ప్రచారం ఇకనైనా ఆపాలన్నారు.

## తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ఖరారు!

మొదటి పేజి తరువాయి

**హైదరాబాద్, :** ఇంటర్ పరీక్షల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని, షెడ్యూల్ ఖరారు చేసే అంశం తుది దశలో ఉందని అధికార వర్గాలు తెలిపాయి. షెడ్యూల్ దాదాపుగా ఖరారైందని వివరించాయి. వచ్చే వారంలో అధికారికంగా షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. అనధికారిక సమాచారం ప్రకారం.. మార్చిలో పరీక్షలు నిర్వహించాలని, ఆ నెలాఖరులోగా అన్ని పరీక్షలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనికి అనుగుణంగా మార్చి 3వ తేదీ నుంచే ఇంటర్ పరీక్షలు ప్రారంభిచనున్నట్లు సమాచారం. ఇంటర్ అన్ని గ్రూపులకు చెందిన పరీక్షలు నిర్వహించేందుకు దాదాపు 15 నుంచి 20 రోజుల సమయం పడుతుంది. నెలాఖరులోగా పరీక్షలు పూర్తిచేయాలంటే మార్చి 3న పరీక్షలు ప్రారంభించాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. ఇక, ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ ఫిబ్రవరిలో పూర్తిచేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఇంటర్ పరీక్షల ఫీజు గడువు డిసెంబర్ 3 తో ముగియగా ఆలస్య రుసుముతో జనవరి 2 వరకు ఫీజు చెల్లించే అవకాశం ఇంటర్ బోర్డ్ కల్పించింది. రూ.2 వేల ఆలస్య రుసుముతో ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 9 నుంచి 10 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరవుతారని ఇంటర్ బోర్డ్ అధికారులు తెలిపారు. దీనికి తగ్గట్లు రాష్ట్రంలో పరీక్షలకు ఏర్పాట్లు చేయనున్నట్లు వివరించారు.

## ఏపీలో రెడ్ బుక్ పాలన..
## రాజ్యాంగంపై చర్చలో ఎంపీ గురుమూర్తి

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ: ఏపీలో రాజ్యాంగం బదులుగా రెడ్ బుక్ పాలన జరుగుతోందని ఎంపీ గురుమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగంపై లోక్‌సభలో చర్చ సందర్భంగా వైఎస్సార్‌సీపీ తరపున ఆయన పాల్గొన్నారు. టీడీపీ ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోతోందని.. కూటమి ప్రభుత్వం కేవలం వట్టి మాటలకే పరిమితమైందన్నారు. గత వైఎస్ జగన్ ప్రభుత్వం సామాజిక న్యాయానికి, పారదర్శకతకు అద్దం పట్టిందన్న గురుమూర్తి.. జగనన్న విద్యా దీవెన, అమ్మఒడి, వైఎస్సార్ చేయూత లాంటి పథకాలు అణగారిన వర్గాలకు ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. ఈ పథకాలు ఆయా వర్గాలను పైకి తీసుకొచ్చాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీల అభ్యున్నతికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి, వారి అభివృద్ధికి పాటుపడ్డారు. రాజ్యాంగం ఒక జీవన పత్రం. అసమానతలను తగ్గించే ఒక సాధనం రాజ్యాంగం. సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సోదర భావనకు రాజ్యాంగం పెద్దపీట వేసింది. కేశవానంద భారతి కేసు రాజ్యాంగం పునాదులను మరోసారి నిర్వచించింది. 75 ఏళ్ల ఈ రాజ్యాంగ ప్రయాణంలో ఎంతో ప్రగతి సాధించాం." అని ఎంపీ గురుమూర్తి పేర్కొన్నారు. "ప్రపంచంలోనే అద్భుతమైన ప్రజాస్వామ్య దేశంగా భారత్ అవతరించింది. అనేక కోట్ల మంది ఓటర్లు ప్రజాస్వామ్య ప్రక్రియలో పాలుపంచుకున్నారు. మన రాజ్యాంగ సంస్థలపై విశ్వాసాన్ని ప్రకటించారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు నిర్ణయాత్మక చర్యలు తీసుకున్నారు. వ్యవసాయ ఎకానమీ నుంచి ప్రపంచంలోనే ఐదో ఆర్థిక శక్తిగా ఎదిగింది. అక్షరాస్యతలో 74 శాతం సాధించాం. జీవన స్థాయి 70 ఏళ్లకు పెరిగింది. వాతావరణం మార్పులు జీ-20 విషయాల్లో భారత ప్రపంచం నాయకత్వం వహిస్తుంది. పెరుగుతున్న ఆర్థిక సమానతలు ఇంకా సవాలుగానే పరిణమిస్తున్నాయి. ఆర్థిక అసమానతలు, లింగ అసమానత్వాన్ని రూపుమాపితేనే నిజమైన సమానత్వం వస్తుంది" అని ఎంపీ గురుమూర్తి చెప్పారు.

## సభ్యత్వ నమోదులో టీడీపీ సరికొత్త రికార్డు సృష్టించింది

ఈ మేరకు పార్టీ కార్యాలయంలో టీడీపీ సభ్యత్వ నమోదుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పేర్కొన్నారు. చంద్రబాబు ఇంకా మాట్లాడుతూ.. "పార్టీని బలోపేతం చేస్తూ ప్రజలకు సేవ చేస్తేనే రాజకీయాల్లో కొనసాగుతారు. పనితీరు ఆధారంగా గుర్తింపు ఉంటుంది. పార్టీ వల్లే ఏ పదవైనా అని గ్రహించి ప్రవర్తించాలి. కష్టపడనిదే ఏదీ రాదనే విషయం ప్రతిఒక్కరూ గ్రహించాలి. ప్రజలు, పార్టీకి సేవ చేయకుండా పదవులు ఇమ్మనడం సరికాదు. కొందరు పదవులు వచ్చేశాయని పార్టీని నిర్లక్ష్యం చేస్తున్నారు. మరికొందరు ఎమ్మెల్యేలు అయ్యామని నిర్లక్ష్యం చేస్తున్నారు. పదవులు తప్ప ఊరికే పార్టీలో ఉన్నామంటే కుదరదు" అని చంద్రబాబు అన్నారు.

# రాజ్యాంగాన్ని బీజేపీ గౌరవించడం లేదు


మొదటి పేజి తరువాయి




దేశంలో మనుస్మృతికి , రాజ్యాంగానికి పోరాటం జరుగుతోందన్నారు. లోక్‌సభలో రాజ్యాంగంపై శనివారం రెండో రోజు చర్చ వాడివేడిగా సాగింది. కాంగ్రెస్ ఎంపీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ రాజ్యాంగంపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమయంలో, అతను అదానీ, అగ్నివీర్, పార్శ్వ ప్రవేశానికి సంబంధించి మోదీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డాడు. శుక్రవారం రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చను ప్రారంభించారు. దీనిపై విపక్షాల నుంచి ప్రియాంక గాంధీ స్పందించారు. రెండో రోజు డిసెంబర్ 14న పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రారంభించారు. కాగా, ఇవాళ సాయంత్రం 5.45 గంటలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగిస్తారు. రాజ్యాంగంపై చర్చకు ప్రధాని మోదీ సమాధానం ఇవ్వనున్నారు. రాజ్యాంగంపై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ అభయ అంశాన్ని ప్రస్తావించారు. మన రాజ్యాంగం ఆలోచనల సమాహారమని అన్నారు. రాజ్యాంగం జీవిత తత్వశాస్త్రం. మన సంస్కృతికి సంబంధించిన ఆలోచనలు రాజ్యాంగంలో ప్రతిబింబిస్తాయి. రాజ్యాంగంలో ప్రాచీన వారసత్వం ఉంది. మనుస్మృతి రాజ్యాంగం కంటే గొప్పదని ఆరెస్సెస్ అభివర్ణించిందని రాహుల్ గాంధీ అన్నారు. మనుస్మృతి రాజ్యాంగానికి అతీతమైనదని సావర్కర్ అన్నారు. మీరు ఎవరిని ఆరాధిస్తారో ఆయనే రాజ్యాంగంలో భారతీయత అని చెప్పారని రాహుల్ అన్నారు. బాబాసాహెబ్ ఆశయాలను రాజ్యాంగంలో చూస్తున్నామని రాహుల్ అన్నారు. రాహుల్ గాంధీ తన ప్రసంగంలో ద్రోణాచార్య, ఏకలవ్యలను ప్రస్తావించారు. ద్రోణాచార్యుడు ఏకలవ్యుని బొటనవేలును కత్తిరించినట్లే, మీరు భారత యువకుల బొటనవేలును కత్తిరించారని ఆయన మండిపడ్డారు. దేశంలోని వ్యాపారవేత్తలను తిడుతున్నారు. ప్రతిభను, బలాన్ని బీజేపీ కొల్లగొట్టాలన్నారు. పేపర్ లీక్ ద్వారా యువత ఆశలపై నీళ్లు చల్లారన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ హత్రాస్ అంశాన్ని లేవనెత్తారు. నిందితులు బయట తిరుగుతున్నారని, బాధితురాలి కుటుంబాన్ని ఇంట్లో బంధించారని తెలిపారు. తమ కుమార్తె అంత్యక్రియలు చేసేందుకు బాధిత కుటుంబాన్ని అనుమతించలేదన్నారు. ఇక యూపీలో మనుస్మృతి వర్తిస్తుందా, రాజ్యాంగం కాదా? బీజేపీ వాళ్లు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. సంభాల్ అంశాన్ని కూడా ప్రస్తావించారు. సంభాల్‌లో ఐదుగురిని హత్య చేశారని రాహుల్ అన్నారు. ఇది రాజ్యాంగంలో ఎక్కడ వ్రాయబడింది? బీజేపీ ప్రజలు ఒక మతంతో మరో మతంతో గొడవ పడుతున్నారు. మన భావజాలం, భారత కూటమి దేశంలో రాజ్యాంగాన్ని స్థాపించడమే అని రాహుల్ స్పష్టం చేశారు. రాజ్యాంగంపై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. దేశంలోని సంస్థలను కబ్జా చేశారని అన్నారు. దేశంలో రాజకీయ సమానత్వం అంతమైందని మండిపడ్డారు. తమ మొదటి అడుగు కుల గణన అని, దీని తర్వాత కొత్త తరహాలో రాజకీయాలు జరగనున్నాయన్నారు. 50 శాతం రిజర్వేషన్ల గోడను బద్దలు కొడతామని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. రాజ్యాంగంపై చర్చ సందర్భంగా రాహుల్ ప్రసంగంపై బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ స్పందిస్తూ.. రాహుల్ కు రాజ్యాంగం గురించి తెలియదన్నారు. రాజ్యాంగ బలంతో ఎమర్జెన్సీ ముగిసింది. రాజ్యాంగాన్ని మోస్తూ తిరిగేవాళ్లు కూడా చదవాల్సిందే. వారు రాజ్యాంగంలోని పేజీలను కూడా తెరవలేదు. రాజ్యాంగం అధికారం ద్వారా ఇందిరకు చిత్రహింసల నుండి విముక్తి లభించింది. కాంగ్రెస్ హయాంలో సిక్కుల గొంతు కోశారని వఅనురాగ్ ఠాకూర్ విరుచుకుపడ్డారు.

# లోక్‌సభలో రాజ్యాంగంపై వాడివేడి చర్చ..

మొదటి పేజి తరువాయి



అంతకు ముందు, శుక్రవారం లోక్‌సభలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రాజ్యాంగంపై చర్చను ప్రారంభించారు. దీనిపై విపక్షాల నుంచి కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందించారు. రాజ్‌నాథ్ సింగ్ గంటకు పైగా ప్రసంగించారు. అనంతరం ప్రియాంక గాంధీ మాట్లాడారు. పార్లమెంటులో ప్రియాంక గాంధీ చేసిన మొదటి ప్రసంగం ఇదే కావడం విశేషం. రాజ్‌నాథ్ సింగ్ ప్రతి ప్రకటనపై ప్రియాంక గాంధీ స్పందించారు. ఎన్డీయేకు చెందిన జగదాంబికా పాల్, అభిజిత్ గంగోపాధ్యాయ, జేడీయూకి చెందిన రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లాలన్ సింగ్, ఎల్జేపీకి చెందిన శాంభవి చౌదరితో పాటు పలువురు ఎంపీలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. మరోవైపు, ప్రియాంకతోపాటు, ప్రతిపక్షం నుండి, ఎస్పీ నుండి అఖిలేష్ యాదవ్, టిఎంసి నుండి మహువా మొయిత్రా, డిఎంకె టిఆర్ బాలు, శివసేన ఉద్ధవ్ వర్గం నుండి అరవింద్ సావంత్ సహా ఇతర ఎంపీలు ఇందులో పాల్గొన్నారు. రాజ్యాంగంపై చర్చిస్తూ రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ రాజ్యాంగం కేవలం చట్టబద్ధమైన పత్రం కాదని, అది దేశ ఆకాంక్షలకు ప్రతిబింబమని అన్నారు. రాజ్యాంగం నుంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునే హక్కు మనకుంది. రాజ్యాంగం మనకు సబ్జెక్ట్ నుండి పౌరుడి హోదాను ఇచ్చింది. రాజ్యాంగం మనకు ప్రాథమిక హక్కులను కల్పించింది. మన రాజ్యాంగం సర్వ సమర్థత కలిగి ఉంది. రాజ్యాంగ నిర్మాణంలో భాగస్వామ్యులైన మహానుభావులకు నమస్కరిస్తున్నానని రాజ్‌నాథ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రియాంక గాంధీ తన తొలి ప్రసంగంలోనే ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రాజ్యాంగం, నెహ్రూ, ఇందిర, నియంతృత్వం, కుల గణన, ప్రేమ దుకాణం వంటి వాటిపై రాజ్‌నాథ్ కాంగ్రెస్‌పై దాడి చేశారు. దీనికి ప్రియాంక గాంధీ ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. ప్రియాంక సంభాల్ నుండి రాజ్యాంగాన్ని, ఉన్నావ్ నుండి మణిపూర్ వరకు ప్రభుత్వాన్ని తప్పుబట్టారు. ప్రధాని మోదీ సభలో రాజ్యాంగ పుస్తకాన్ని తన నుదిటిపై పెట్టుకున్నారని ప్రియాంక అన్నారు. సంభాల్-హత్రాస్-మణిపూర్‌లో న్యాయం సమస్య తలెత్తినప్పుడు, వారు పెద్దగా స్పందించలేదని ధ్వజమెత్తారు. మొత్తానికి రాజ్యాంగంపై తొలిరోజు చర్చ రసాభాసగా సాగింది. పలు అంశాలపై అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. తొలిసారి ఎంపీ అయిన ప్రియాంక గాంధీ లోక్‌సభలో తన అభిప్రాయాన్ని వెల్లడించారు. అతని మొదటి ప్రసంగంలో యాక్షన్, ఎమోషన్, దూకుడు కనిపించాయి. సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ప్రసంగంలో ఎక్కువ భాగం యూపీ సందర్భంలోనే జరిగింది. ఈడీ దాడులు, కుల గణనలపై ఆయన తన అభిప్రాయాలను వెల్లడించారు.

# గురుకులాల్లో మార్పు తీసుకొస్తున్నాం....

మొదటి పేజి తరువాయి



విద్యార్థుల మీద ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు.. ఓ పెట్టుబడి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే సంక్షేమ హాస్టల్స్‌పై ఫోకస్ పెట్టింది తెలంగాణ ప్రభుత్వం. తనిఖీల పేరుతో ఇవాళ హాస్టల్స్ బాటపట్టింది. ముఖ్యమంత్రి, మంత్రులతోపాటు ప్రభుత్వ యంత్రాంగం అంతా హాస్టల్స్, గురుకులాల్లో తనిఖీలు చేపట్టారు. విద్యార్థులతో మాట్లాడి.. వాళ్లతో కలిసి భోజనాలు చేశారు. రంగారెడ్డి జిల్లా చిల్కూర్‌లో సోషల్? వెల్ఫేర్ ?రెసిడెన్షియల్ ?స్కూల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. అక్కడి నుంచే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభించారు. అనంతరం, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఇక నుంచి ప్రతినెల 10న గురుకులాలు,హాస్టల్స్ బకాయిల చెల్లింపు జరుపుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. గ్రీన్‌ఛానల్ ద్వారా నేరుగా అకౌంట్లలో జమ చేస్తామన్నారు. ఇకపై ప్రతినెలా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, మంత్రులు గురుకులాలు, హాస్టల్స్‌ను విధిగా పరిశీలిస్తారని సీఎం స్పష్టం చేశారు. గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్‌కు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే, విద్యార్థుల్లో స్కిల్స్ కోసం టాటాగ్రూప్‌తో ఒప్పందం కుదుర్చుకున్నామని, ఇందులో భాగంగానే 75 ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని సీఎం ప్రకటించారు. ఐటీఐలో చేరితే ఉద్యోగం వస్తుందనే నమ్మకం కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అటు ఉమ్మడి ఖమ్మం జిల్లా బోనకల్‌లో బీసీ గురుకుల పాఠశాలను సందర్శించారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. విద్యార్థులతో మాట్లాడి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లోని గిరిజన వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో పిల్లలతో కలిసి భోజనం చేశారు మంత్రి సీతక్క. అనంతరం, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనాల్లో క్వాలిటీ తగ్గితే సహించేది లేదని.. నిర్లక్ష్యంగా వ్యవహరించే ఉద్యోగులను సర్వీస్ నుంచి తొలగిస్తామని హెచ్చరించారు.

## 'అన్నదాతకు అండగా వైసీపీ' నిరసనలపై మంత్రి నాదెండ్ల మనోహర్ సెటైర్లు

మొదటి పేజి తరువాయి



**అమరావతి,:** 'అన్నదాతకు అండగా వైసీపీ' పేరిట విపక్ష పార్టీ శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంపై పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కలెక్టరేట్ల వద్దకు ధాన్యం బస్తాలు తీసుకెళ్లి ఫొటోషూట్లు చేశారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గత సీజన్‌లో వైసీపీ ప్రభుత్వం గుంటూరు, విశాఖపట్నం, అనకాపల్లి, అనంతపురం, ప్రకాశం జిల్లాల్లో కనీస సేకరణ కూడా చేపట్టలేదని, ఎందుకు చేయలేకపోయారని మంత్రి ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎప్పుడూ రైతుల గురించే ఆలోచిస్తారని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. రైతుల సమస్యలకు పరిష్కారాలు చూపించే విషయంలో చంద్రబాబు సర్కారు ముందుంటుందని, అన్నదాతలకు అండగా నిలుస్తుందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ధాన్యం కొనుగోలు విషయంలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టిందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతన్నలకు బకాయిలు చెల్లించకుండా మోసం చేసిందని, వైసీపీ సర్కారు చెల్లించాల్సిన బకాయిలను కూడా కూటమి ప్రభుత్వమే చెల్లించిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా శనివారం ఆయన స్పందించారు. రైతులకు ఏ ప్రభుత్వం అండగా నిలబడుతుందో జనాలకు తెలుసునని నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వంలో గత ఖరీఫ్ సీజన్‌లో డిసెంబర్ 13 నాటికి 9,40,936 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరించారని, అయితే కూటమి ప్రభుత్వం ఈ సీజన్‌లో ఇప్పటికే 16,34,151 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించిందని ఆయన వివరించారు. ఈ ఏడాది సంక్రాంతి పండుగ రాకముందే రైతుల కళ్లల్లో సంతోషం కనిపిస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. ధాన్యం విక్రయాల విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, దళారులకు తక్కువ ధరకే అమ్ముకోవదని ఆయన పునరుద్ఘాటించారు. ధాన్యం విక్రయాల విషయంలో రైతులను ఎవరైనా ఇబ్బంది పెట్టారని తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి నాదెండ్ల మనోహర్ వార్నింగ్ ఇచ్చారు.

## దక్షిణ కొరియా అధ్యక్షుడికి గట్టి ఎదురుదెబ్బ.. అభిశంసన తీర్మానానికి ఆమోదం



సియోల్: దేశంలో ఎమర్జెన్సీని ప్రకటించి చి క్కుల్లో పడ్డారు దక్షిణ కొరియా అధ్యక్షుడి యూన్ సుక్ యోల్. ఇటీవల మార్షల్ లా ప్రయోగించిన దక్షిణ కొరియా అధ్యక్షుడి యూన్ సుక్ యోల్‌పై అభిశంసన తీర్మానానికి ఆ దేశ పార్లమెంట్(నేషనల్ అసెంబ్లీ) ఆమోదం తెలిపింది. నేషనల్ అసెంబ్లీలో 204 మంది ఎంపీలు.. యూన్ సుక్ యోల్ తప్పుకోవాలని (అభిశంసన తీర్మానానికి అనుకూలంగా) ఓటు వేయగా, 85 మంది అభిశంసన తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేశారు. ఇటీవల ఆయనపై ఒకసారి నేషనల్ అసెంబ్లీలో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టగా, శనివారం మరోసారి ఓటింగ్ నిర్వహించారు. ఫలితంగా 204-85 ఓట్ల తేడాతో అభిశంసన తీర్మానం పాస్ అయ్యింది. దీంతో ఆయన పదవిని కోల్పోయే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. కాగా, దేశంలో ప్రతిపక్షాలు జాతి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయంటూ.. ఈనెల 3వ తేదీన దక్షిణ కొరియాలో మార్షల్ లా ప్రకటించారు అధ్యక్షుడు యూన్ సుక్ యోల్. ఇది ఆరు గంటల పాటు మాత్రమే కొనసాగినప్పటికీ 40 ఏళ్ల దేశ చరిత్రలో మార్షల్ లా చట్టం ప్రయోగించడం ఇదే తొలిసారి. దాంతో అధ్యక్షుడిపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. వేల సంఖ్యలో ప్రజలు బయటకొచ్చి అధ్యక్షుడు తప్పుకోవాలంటూ నినాదాలు చేశారు. అలాగే అధ్యక్షుడ్ని అరెస్ట్ చేయాలనే డిమాండ్ కూడా పెద్ద ఎత్తున వినిపించింది. ఈ నేపథ్యంలో వెనక్కి తగ్గిన యూన్ సుక్ యోల్.. ఆ ప్రకటనను ఆరు గంటల్లోనే వెనక్కి తీసుకున్నారు. అయితే ప్రతిపక్షాలు మాత్రం దీనిపై పట్టు వీడటం లేదు. అధ్యక్ష పదవికి యూన్ సుక్ యోల్ అర్హుడు కాదంటూ నేషనల్ అసెంబ్లీ వేదికగా నిరసన వ్యక్తం చేశాయి. ఈ క్రమంలోనే డిసెంబర్ 7వ తేదీన ఆయనపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టగా, దక్షిణ కొరియా అధికార పీపుల్ పవర్ పార్టీ నేషనల్ అసెంబ్లీని బహిష్కరించారు. దాంతో అప్పటికి అధ్యక్షుడికి కాస్త ఊరట లభించింది. కానీ తిరిగి నేడు మళ్లీ అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టగా 204-85 ఓట్ల తేడాతో నేషనల్ అసెంబ్లీ ఆమోద ముద్ర పడింది.

ఆపై ఏం జరగనుంది..?

ఆ దేశ నేషనల్ అసెంబ్లీ ఆమోదం పొందిన అభిశంసన తీర్మానాన్ని రాజ్యాంగ న్యాయస్థానానికి పంపాల్సి ఉంటుంది వాటిని పరిశీలించిన పిదప రాజ్యాంగ న్యాయస్థానం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. దీనికి 180 రోజుల గడువు ఉంటుంది. అదే సమయంలో అధ్యక్షుడిగా కొనసాగించాలా.. వద్దా అనేది న్యాయస్థానం పరిధిలోనే ఉంటుంది. ఒకవేళ అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తే మాత్రం, తొలగించిన 60 రోజుల్లోపే ఎన్నికలు జరపాల్సి ఉంటుంది. అలా దక్షిణ కొరియా దేశాధ్యక్షుడు పదవీచ్యుడైతే మాత్రం, దేశ పరిపాలన బాధ్యతల్ని దేశ ప్రధానిగా ఉన్న హాన్ డాంగ్ హూన్ చూసుకోవాల్సి ఉంటుంది. ఇదిలా ఉంచితే రాజ్యాంగ కోర్టు కూడా ఏడుగురు జడ్జిలతో కూడిన నిర్ణయం వెలువరించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఆ కోర్టులో ఆరు మంది జడ్జిలో మాత్రమే ఉండగా, ఇంకా ముగ్గుర్ని నియమించుకోవాల్సి ఉంది. ఒకవేళ ఆరుగురు జడ్జిలు ఏకపక్ష నిర్ణయాన్ని ప్రకటిస్తే మాత్రం అప్పుడు ఏడుగురు జడ్జిల నిర్ణయం అవసరం లేదని సదరు కోర్టుకు సంబంధించిన జడ్జి ఒకరు స్పష్టం చేశారు. ఇటీవల మార్చిన నిబంధనల ప్రకారం ఇది వర్తిస్తుందని ఆయన అంటున్నారు.

## లక్ష లేకుంటే లాస్కర్ ఉద్యోగం లేధు

# పైరో లేకుండా పైల్ కదిలే అవకాశం లేదా


### ప్రామాణికంగా పరదర్శకంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు జిల్లా అధికారులు ఇవ్వాలి

### డా జాడి రామరాజు నేత



**/డిసెంబర్ 14(జనం రిపోర్టర్):** ఏటూరునాగారం మండల కేంద్రం లో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులు కాలువలు చెరువుల నిర్వహణ కోసం జీవో నెంబర్ 4606/సి ఆర్ నెం/1ఎ/2024 ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఎ2 24/10/2024 రోజున జీవో రిలీజ్ చేస్తే ప్రభుత్వ జీవో ప్రకారం 1597లాస్కర్ ఉద్యోగాలు మరియు హెల్పర్ ఉద్యోగాలు 281 ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగనియామకాలు చెయ్యాలి కానీ అందుకు విరుద్ధంగా ములుగు జిల్లాలో నియామకాలు చెయ్యడం బాధాకరమని డా జాడి రామరాజు నేత అన్నారు. 7వ తరగతి 10వ తరగతి చదువు కొని వయసు మీద పడుతున్న నిరుద్యోగులకు ఈ లాస్కర్ హెల్పర్ ఉద్యోగాలు ఆదివాసీ దళిత వర్గాల నిరుపేదలకు ఈ ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలని అన్నారు.అదేవిదంగాతెలంగాణలో ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలకు రాజ్యాధికారమే లక్ష్యాంగా పోరాటం చేసినట్టు ప్రచారంలో దుసుకెళ్లినా పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షమా నీటి పారుదల శాఖ మంత్రి నియోజకవర్గం లో లక్ష లేనిదే లాస్కర్ ఉద్యోగం వచ్చే అవకాశాలు లేనట్టు పైరోలేనిదీ పైల్ కదిలే అవకాశాలు లేనట్టు ఉన్నాయని అన్నారు. లాస్కర్ నియామకాలు కానీ హెల్పర్ ఉద్యోగాలు ఆదివాసీ దళిత వర్గాల నిరు పేదలైన 10 వ తరగతి లోఉత్తిర్ణులైన 40 సంత్సరాల వయస్సు పైబడిన వారిని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎన్ మరియు చీఫ్ ఇంజనీర్ ములుగు జిల్లా ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల నిరుపేదలైన నిరుద్యోగులను గుర్తించి అర్హులైన ఆదివాసీ దళిత నిరు పేదలైన నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవాలన్నారు. లేకుంటే కాంగ్రెస్ లో జెండాలు మోసే కార్యకర్తలకు ఇవ్వండి తప్పులేదు కానీ అందుకు విరుద్ధంగా కాంగ్రెస్ నాయకుల చుట్టాలు బంధువులకి ఉద్యోగాలు ఇస్తే నీ జెండా మోసిన కార్యకర్తలకు ఎప్పుడు న్యాయం జరుగుతుందో పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షమా నీటి పారుదల మంత్రి సీతక్క చెప్పుథె బాగుంటదని అన్నారు. ఇప్పటికైనా ఆదివాసీ దళిత వర్గాల ప్రజలు అర్థం చేసుకొని పైరోకు లేకుండా పైల్ కూడా కదల కుండా చేసే మైదాన ప్రాంత నాయకుల జెండాలు మోసుకుంటు మన ప్రాంత అభివృద్ధికి అడ్డుపాడుతున్నా మైదానప్రాంత నాయకులకు మద్దతుఇస్తూ ఏజెన్సీ ప్రాంత ఆదివాసీదళితనిరుపేదలైనమైనార్టీ ప్రజలకి అన్యాయం జరుగుతున్నా పట్టించుకొని తెరాస కాంగ్రెస్ నాయకులవలన మంగపేట తాడ్వాయి ఏటూరునాగారం కన్నాయిగూడెం మండలల ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేదాని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు బిజెపి సత్తా చాటాలి



అమరచింత వనపర్తి డిసెంబర్ 14 జనం రిపోర్టర్: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం బూత్ కమిటీ సభ్యులకు కృషి చేయాలని బిజెపి మాజీ ఎమ్మెల్యే బూత్ కమిటీల ఇన్చార్జి చింతల రామచంద్రారెడ్డి బూత్ కమిటీ సభ్యులకు పిలుపునిచ్చారు. భారతీయ జనతాపార్టీ రాష్ట్ర బుత్ ,మండల , జిల్లా కమిటిల మఖ్తల్ ,నారాయణ పేట కోడగంల నియోజకవర్గం లలో నూతన బూత్ కమిటిల పనితిరుపై దిశ నిర్దేశం చేశారు. అమరచింత పట్టణంలో ఆయన బూత్ కమిటీల సభ్యులతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలనపై ఆయన బూత్ కమిటీలతో చర్చించారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం అలాగే రాష్ట్రంలో కొనసాగుతున్న అసమర్ధ పాలనపై ప్రజలకు వివరించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలైనా మరే ఎన్నికలైనా బిజెపిని బలోపేతం చేసి గెలుపు దిశగా తీసుకెళ్ళేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నారాయణ పేట జిల్లా అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాస్ రాష్ట్ర నాయకుడు బంగ్లా లక్ష్మీ కాంత్ రెడ్డి ఊట్కూర్ భాస్కర్ మేర్వ రాజు యం.ఆశోక్ కూమార్ కుర్వ హరిష్ మల్లారెడ్డి సురెంధర్ కుర్వ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర జెఎసి గౌరవ సలహాదారులుగా ఎస్ శ్రీనివాసరావు



**/డిసెంబర్ 14(జనం రిపోర్టర్):** రాజవొమ్మంగి,అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్ర నివాసితులు ఎస్ శ్రీనివాసరావు బిఎంపి (చైతన్య ఫస్ట్ ఎయిడ్ క్లినిక్) ఇటీవల కాకినాడలో ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ (ఏపీ జెఎసి)చైర్మన్ కేతా శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో పలు శాఖలకు సంబంధించి పలువురుని నియమించారు అందులో భాగంగా ఏపీ జెఎసి గౌరవ సలహాదారులు గా ఎస్ శ్రీనివాసరావుని ఏకగ్రీవంగా నియమించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో చైర్మన్ అభీబ్ భాషా,డాక్టర్ పిట్టా వరప్రసాద్,షేక్ షాన్ భాషా,వాసంసెట్టి మహేశ్వరరావు,టి ఈశ్వరిభవానీ,టి వి వి ఎస్ ప్రసాద్,ఎం రమణ తదితరులు ఉన్నారు ఈ సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం రాజవొమ్మంగిలో ఎస్ శ్రీనివాసరావు (బిఎంపి)మీడియా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పెన్షనర్స్ తదితరుల సంక్షేమ అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు రానున్న రోజుల్లో మండలంలో పలు గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు

## రాజవొమ్మంగి మండలంలో నీటి సంఘాల ఎన్నికల్లో తెదేపా పార్టీ సభ్యులు ప్రతిచోటా ఏకగ్రీవంగా ఎన్నిక



రాజవొమ్మంగి, డిసెంబర్ 14 జనం రిపోర్టర్: రాజవొమ్మంగి మండలంలో నీటి సంఘాల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సభ్యులు ప్రతిచోటా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల కన్వీనర్ గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు వాటి వివరాలు ఇలా ఉన్నాయి అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం శనివారం వట్టిగెడ్డ రిజర్వాయర్ నీటి సంఘాల ఎన్నికల్లో పలువురు సభ్యులు నామినేషన్లు దాఖలు చేశారు అపోజిషన్ లో ఎవ్వరూ నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో నామినేషన్లు దాఖలు చేసిన సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల తహశీల్దార్ ఎ సత్యనారాయణ మీడియాకు వెల్లడించారు ఈ సందర్భంగా రాజవొమ్మంగి మండలం తెదేపా పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు మాట్లాడుతూ రంపచోడవరం తెలుగు దేశం పార్టీ శాసనసభ్యులు మిరియాల శిరీషా భాస్కర్ ఆదేశాలు మేరకు రాజవొమ్మంగి వట్టిగెడ్డ రిజర్వాయర్ నీటి పారుదల సంఘం చైర్మన్ గా కోసిరెడ్డి సత్యనారాయణ,వైస్ చైర్మన్ గా పాపాని శివ సత్యనారాయణ,సభ్యులుగా కేదారి నూకరాజు, లంకాడి వీరబాబు,విసంశెట్టి గంగినాయుడు,తూము చిన్న హరినాథ్ లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు అలాగే సింగంపల్లి చైర్మన్ కేలేల సత్యనారాయణ వైస్ చైర్మన్ సింగిరెడ్డి సత్యనారాయణ,జడ్డంగి పాలకాలువ చైర్మన్ బారంగి సూర్యప్రకాశరావు వైస్ చైర్మన్ చిట్రా నూకరాజు,జడ్డంగి మడేరు ఆనకట్ట చైర్మన్ కాళ్లకూరి శత్యసుందరరావు వైస్ చైర్మన్ ఆవాల చంద్రరావు,కొండలింగంపర్తి చైర్మన్ గడుతురి ముసిలి వైస్ చైర్మన్ దూరిపల్లి వసంతకుమారి,ఉర్లాకులపాడు చైర్మన్ కోసూరి సోమరాజు వైస్ చైర్మన్ జర్థా రమణ తదితరులు విజయం సాధించారని తెలిపారు



# గత చరిత్రను తుడి చేసే వారు చరిత్రహీనులు అవుతారు

### రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసే దిశగా ముఖ్యమంత్రి చేష్టలు

### అందరి సమన్వయం సహకారంతోనే ఆనాడు తెలంగాణ తల్లికి రూపకల్పన

### ఏడాది పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడింది

### అక్కరకు రాని పనులతో కాలక్షేపం చేసే దిశగానే కాంగ్రెస్ పాలన

### ఇచ్చిన హామీల అమలు పై దృష్టి పెట్టాలి

### బి ఆర్ ఎస్ నేత, అడ్వకేట్ జేడి.సుమన్



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 14 జనం రిపోర్టర్ : తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 9న ఆవిష్కరించిన విగ్రహన్ని తెలంగాణ తల్లి అనడం రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీయడమేనని మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నేత, న్యాయవాది జేడి సుమన్ పేర్కొన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ గత చరిత్రను తుడిచేయాలనీ చూసే వారు చరిత్ర హీనులుగా మిగిపోతారని అన్నారు. వట్టికోట ఆళ్వార్స్వామి,దాశరథి తెలంగాణ తల్లి ప్రతి రూపాన్ని తమ కవితలు, రచనల్లో తెలిపారని గుర్తుచేశారు. దానికి అనుగుణంగా ఉద్యమనేత కేసీఆర్తోపాటు, ఉద్యమకారులు,కవులు, రచయితలు,కళాకారులు అందరి సమన్వయంతో తెలంగాణ తల్లికి రూపకల్పన చేశారని గుర్తు చేశారు. ఇపుడు కాంగ్రెస్ గుర్తుతో ప్రభుత్వం రూపొందించిన ఆ తల్లి తెలంగాణ ప్రజలకు మింగుడుపడదని అన్నారు. సంస్కృతీ, సంప్రదాయాలకు జీవోలు ఉండవని స్పష్టం చేశారు. గత విగ్రహం చూస్తే ఆరాధన భావం కలిగి అందరినీ ఆకర్షించే విధంగా ఒక దేవత మాదిరిగా రూపాంతరం పొందిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాజకీయాల కుట్రతో తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మారుస్తూ తెలంగాణ గీతం కూడా మార్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కేవలం రాజకీయ దురుద్దేశంతోనే విగ్రహం మార్పు జరిగిందని కెసిఆర్ పై ఉన్న కోపంతో కక్షపూరితంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి మళ్లీ కొత్తగా తయారు చేయడం పట్ల ప్రజల్లో వ్యతిరేక భావన నెలకొన్నదని అన్నారు. ఉద్యమ కాలంలో ప్రజల గుండెల్లో ఉన్న వాటిని ఎవరు చేరిపేయాలేరని హెచ్చరించారు. ఈ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కుంటుపడిపోతుందని ఇప్పటివరకు ప్రజా సమస్యలు గాలికి వదిలి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు గతంలో ఉన్న సంక్షేమ పథకాల పేర్లు మార్పు చేయడం సొల్లు కబుర్లు చెప్పడానికి కాలం సరిపోతుందని ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి చేయలేదని తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్పు చేయవలసిన అవసరం ఏమొచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఈ రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా ఉందని చెప్పిన ముఖ్యమంత్రి ఎందుకు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ అనవసరమైన పనులు చేస్తున్నాడని ప్రశ్నించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆరు మోసాలు, 420 అబద్దాలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికి ఏ ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయకుండా ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని తుపాకీ రాముడు చెప్పే మాయ మాటలు ముఖ్యమంత్రి మానుకోవాలని ఆయన సూచించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని లేనియెడల ప్రజాగ్రహానికి గురికాక తప్పదని, ఇలానే పాలనను కొనసాగించి కాలక్షేపం చేయాలని చూస్తే మీరు చేసే వికృత చేష్టలకు బి ఆర్ ఎస్ పార్టీ అడుగడుగునా అడ్డ కట్టలు వేసి ప్రశ్నిస్తునే ఉంటుందని హెచ్చరించారు.

## సంక్షేమ హాస్టల్లో వసతుల కల్పన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**కాస్మోటిక్ డైట్ చార్జీలు 40% పెంపు**

**గత ఎనిమిది సంవత్సరాలుగా సంక్షేమ హాస్టల్లో పెరగని చార్జీలు**

**ఉమ్మడి మండలాల్లోని ఎస్సీ, బీసీ హాస్టల్లను తనిఖీ చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**



అమరచింత /ఆత్మకూర్/ వనపర్తి డిసెంబర్ 14 జనం రిపోర్టర్: సంక్షేమ హాస్టల్లో వసతుల మెరుగు కోసం 40 శాతం కాస్మోటిక్ డైట్ మేస్ చార్జీలు పెంచినట్లు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం ఆయన ఉమ్మడి ఆత్మకూరు అమరచింత మండలాల్లో ఎస్సీ బీసీ హాస్టల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆత్మకూరు పట్టణంలోని ఎస్సీ బీసీ హాస్టల్లో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించి విద్యార్థులతో హాస్టల్లో ఉన్నటువంటి సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం అమరచింత కొత్త తండాలోని ఎస్సీ హాస్టల్లో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం హాస్టల్ లో నిర్వాహనను పకడ్బందీగా నిర్వహించే అందుకోసం 40 శాతం కాస్మోటిక్ డైట్ చార్జీలు పెంచినట్లు తెలిపారు. విద్యార్థులు బాగా చదివి కన్న తల్లిదండ్రులకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిపిఓ సురేష్ కుమార్ హాస్టల్ వార్డెన్ చంద్రన్ కుమార్ ఉమ్మడి మండలాల కాంగ్రెస్ నాయకులు అయుబ్ ఖాన్ కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి కేజీ మహేందర్ రెడ్డి అరుణ్ కుమార్ ఏకే వెంకటేశ్వర్ రెడ్డి పాసిరి గారి విష్ణు తౌఫిక్ తో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.




## ఆకస్మిక తనిఖీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య

**మెనూ ప్రకారం భోజనం విద్యార్థులకు పెట్టాలి**



కోట్ పల్లి జనం రిపోర్టర్ (డిసెంబర్ 14): మండలంలోని కేజీబీవీ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని శనివారం కోట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల ఆదేశాల అనుసరము మరియు తాండూర్ ఎమ్మెల్యే అనుసారంగా కోట్ పల్లి కేజీబీవీ బాలికల పాఠశాలను సందర్శించాను అని అన్నారు అలాగే వారి యొక్క మెనూ ప్రకారం భోజనాన్ని పెడుతున్నారా లేదా అని తనిఖీ చేసినట్టు అన్నారు ఉపాధ్యాయురాలు స్టాఫ్ అందరూ స్ట్రైక్ లో ఉన్నరు అని విద్యార్థులు చెప్పారు అలాగే ఇద్దరు టీచర్స్ కూడా తక్కువ ఉన్నారని విద్యార్థులు ఆయనకు చెప్పారు. స్పందించిన ఆయన తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నియామకం చేసే ప్రయత్నం చేస్తామని అన్నారు. అలాగే అనారోగ్య సమస్యలు ఏవైనా ఉంటే మీ టీచర్ కు చెప్పాలని సూచించారు . విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు అలాగే తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు . అలాగే ఏవైనా సమస్యలు మీరు ఉంటే మీ ప్రిన్సిపాల్ కి చెప్పండి ఆమె దృష్టికి తీసుకు వస్తారని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కోట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య.కోట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్ నాయక్.కోట్ పల్లి తాజా మాజీ సర్పంచ్ నక్కల విజయలక్ష్మి. మాజీ ఉప సర్పంచ్ రియాజ్ మాజీ మత్స శాఖ సంగం అధ్యక్షులు నక్కల బందయ. మాజీ సర్పంచ్ కమ్మరి శివానందం . మాజీ సర్పంచ్ సానెం కృష్ణ. విట్టల్ గౌడ్ వార్డ్ నెంబర్ చాకలి రమేష్. బండి నరసింహులు. ఖురేషి హైమద్. బోవయ్య తదితరులు ఉన్నారు.



## అయ్యప్ప విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న రాజకీయ ప్రముఖులు



ఆత్మకూరు వనపర్తి డిసెంబర్ 14 జనం రిపోర్టర్: ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలోని అయ్యప్ప కాలనీలో శనివారం జరిగిన అయ్యప్ప విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో వివిధ రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నారాయణపేట డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి దేవరకద్ర మాజీ జడ్పీ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి అయ్యప్ప విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో ఆలయ శాశ్వత ధర్మకర్తలైన మొగిలి గంగాధర్ గౌడ్ గాడి లక్ష్మీనారాయణ మూడున్నర సంవత్సరాల కాలంలో దాతల సహకారంతో అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మించడం గొప్ప విషయమే కొనియాడారు. అయ్యప్ప స్వామి కృప కటాక్షంతో ప్రజలందరూ సుఖశాంతుల తో వర్ధిల్లాలని వారు కోరారు. మొగిలి గంగాధర్ గౌడ్ గాడి లక్ష్మీనారాయణ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు మాజీ జెడ్పీ చైర్ పర్సన్లను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. దేవాలయం వద్ద జరిగిన ప్రత్యేక పూజల్లో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తోపాటు అయ్యప్ప స్వాములు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వక్క చెట్లు నష్టపోయిన బాధితులను పరామర్శించిన వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ఈరలక్కప్ప



మడకశిర డిసెంబర్ 14 జనంరి పోర్టర్: అమరాపురం మండల పరిధిలో,హేమావతి గ్రామ పంచాయతీ గుణేహళ్ళి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు మరియు రైతు నంజుండ, ఈరన్న, క్రిష్ణప్ప పొలంలో వక్కచెట్లు నరికిన గుర్తు తెలియని వ్యక్తులు.దాదాపు 250 పైగా వక్కచెట్లు నరికి వేసారని, సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించిన మడకశిర వైకాపా సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప ఎంపీపీ ఈరన్న జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ సర్పంచులు నగేష్ మందలపల్లి అశ్వత్ రైతులను కలిసి ఓదార్చారు ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ బాధితులకు 10 లక్షల రూపాయల వరకు రైతులకు నష్టం వచ్చినట్లు రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి కోరారు.అదే విధంగా 250 వక్కచెట్లను నరికివేసిన గుర్తుతెలియని వ్యక్తుల్ని గుర్తించి కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఇలాంటివి గతంలో ఎన్నడు జరగలేదు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని కూటమి సర్కార్ పై మండిపడ్డారు.రైతులకు అండగా మేమే అందరూ ఉంటాము అని భరోసా కల్పించారు.వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కూర్మ శ్రీమతికి పి.హెచ్.డి ప్రధానం




హసన్ పర్తి మండలం డిసెంబర్ 14 జనం రిపోర్టర్: చైతన్య (డిమ్డ్ టు బి యూనివర్శిటీ) హైదరాబాద్ నుండి కెమిస్ట్రీ ఫ్యాకల్టీ అయిన కూర్మ శ్రీమతికి ప్రదానం చేయబడింది కుర్మ శ్రీమతి, కెమిస్ట్రీ ఫ్యాకల్టీకి తన వినూత్న పరిశోధనను క్యాన్సర్ కణాల మందు లపై విజయ వంతం గా చేసినందుకు గాను పిహెచ్డి డిగ్రీ ప్రధానం చేయడం జరిగింది చైతన్య (డీమ్డ్ టు బి యూనివర్శిటీ) హైదరాబాద్ ద్వారా డిగ్రీని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.రవీందర్, చైతన్య (డీమ్డ్ టు బి యూనివర్సిటీ) హైదరాబాద్ వారు తెలిపారు. శుక్రవారం ప్రెస్ మీట్ లో,రిజిస్ట్రార్ మాట్లాడుతు రసాయన శాస్త్ర రిసెర్చ్ స్కాలర్ కె శ్రీమతి తన పిహెచ్డి థీసిస్ ని "క్వినాక్సాలిన్ యొక్క డిజైన్ మరియు సింథసిస్ లింక్డ్ ఫైవ్ మెంబర్డ్ హెటెరో సైకిల్స్ మరియు వాటి బయోలాజికల్ ఎవాల్యుయేషన్" పేరుతోసమర్పించారని తెలిపారు. ఆమె తన పరిశోధన పనిని డా.బి. శ్రీనివాస్, ప్రొఫెసర్, ఆఫ్ కెమిస్ట్రీ విభాగం చైతన్య (డీమ్డ్ టు బి యూనివర్శిటీ) హైదరాబాద్ వారి పర్యవేక్షణలో కొన సాగించారు. ఈమె మూడు క్యాన్సర్ కణ తంతువుల ను నిర్మూలించే మందుల అన్వేషణ లో వారి ఇన్విట్రో యాంటీ క్యాన్సర్ చర్య కోసం సమ్మేళనాలను సంశ్లేషణ చేశారు. కార్యాచరణ ఫలితాలు ప్రామాణిక ఔషధం ఎర్లోటినిబ్ కంటే ఈ నూతన సమ్మేళనాలు మరింత శక్తివంతమైన కార్యాచరణను చూపించాయని సగర్వంగా తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు పిహెచ్డి లభించడం పట్ల ప్రొఫెసర్ సుందర్ రామ్, ప్రొఫెసర్ క్రిస్టోఫర్ ప్రొఫెసర్ బి. శ్రీనివాస్, ప్రొఫెసర్ నర్సింహ, ప్రొఫెసర్ జగదీష్, ఆమె కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎస్సీ హాస్టల్ సందర్శన



హసన్ పర్తి మండలం డిసెంబర్ 14 జనం రిపోర్టర్: హనుమకొండ జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్సీ హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐ ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల చరణ్, జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ లు డిమాండ్ చేశారు. శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక హన్మకొండ లోని ఎస్సీ హాస్టల్ ప్రభుత్వ సందర్శించి మధ్యాహ్న భోజన పరిస్థితిని, హాస్టల్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల చరణ్, జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ లు మాట్లాడుతూ హన్మకొండ లో ఉన్న ప్రభుత్వ ఎస్సీ హాస్టల్ పాఠశాలలో మొత్తం 120 మంది విద్యార్థులు వున్నారు విద్యార్థులకు సరేనా మూత్రశాలలు మరుగు దొడ్లు, మౌళిక సదుపాయాలు లేనందువల్ల విద్యార్థులు అనేక అవస్థలు పడుతూ ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకం బిల్లులు గత 10 నెలలుగా విడుదల కాకపోవడంతో మధ్యాహ్న భోజన కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు స్పందించి ఎస్సీ హాస్టల్ ప్రత్యేక దృష్టి సారించి ఎస్సీ హాస్టల్ లో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కే.కుషాల్, అభి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు నీటి సంఘాల ఎన్నిక ఏకగ్రీవం

మొగల్తూరు సాగునీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షుల ను అభినందిస్తున్న కూటమి నాయకులు



మొగల్తూరు,డిసెంబరు14. జనం రిపోర్టర్: మొగల్తూరు మండలంలో నాలుగు సాగునీటి వినియోగదారుల సంఘాలకు శనివారం జరిగిన ఎన్నికల్లో మొగల్తూరు, రామన్నపాలెం సంఘాలు ఏకగ్రీవం కాగా కాళీపట్నం, మచ్చగడ నీటి సంఘాల ఎన్నికలను ఆయా గ్రామాల రైతులు బహిష్కరించారు. మొగల్తూరు సంఘానికి అధ్యక్షుడుగా కడలి మోహనరావు, ఉపాధ్యక్షుడుగా ముక్కు పుల్లయ్య నాయుడు. డైరక్టర్లుగా జి.రంగారావు, జంపా సూర్య చంద్ర పవన్ కుమార్, దాడి నాగేశ్వరరావు, కొర్ల పాటి క్రాంతి రామ్, పిప్పళ్ళ శ్రీమన్నరాయణ, కొట్టు సత్య మురళీ కృష్ణ, కొట్టు వీర వెంకట సత్యనారాయణ, కొమ్మూరి నిరంజన్, కటికల రామచంద్రరావు, దొంగ నాగలక్ష్మీలు ఏకగ్రీవం అయ్యారు. రామన్నపాలెం నీటిసంఘానికి అధ్యక్షుడుగా గుబ్బల మార్రాజు, ఉపాధ్యక్షుడుగా చినిమిల్లి కృష్ణలతో పాటు మరో పది మంది డైరక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# సక్రమంగా నీటి సంఘాల ఎన్నికలు

రేపల్లె డిసెంబర్ 14 జనం రిపోర్టర్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న నీటి సంఘాల కమిటీ ఎన్నికలు శనివారం సజావుగా జరిగాయని తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు తెలియజేశారు. (నీటి సంఘాలు) సంబంధించి రేపల్లె మండలం లో గల పేటేరు, బేతపూడి, బొబ్బర్లంక, పి రాట్లంక, లంకివనిదిబ్బ, వడ్డీ వారి పాలెం, సింగ్ పాలెం, నల్లూరి పాలెం పోలింగ్ కేంద్రాల లను తాసిల్దార్ పరిశీలించడమైనది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నీటి సంఘాల ఎన్నికలు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా సజావుగా జరుగుతున్నాయని అధ్యక్ష కార్యదర్శులు నంబర్లు ఎన్నికలు సజీవుగా జరిగాయని ఆయన తెలియజేసారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాంబాబు అధికార సిబ్బంది పాల్గొన్నారు

# ప్రశాంతంగా నీటిసంగాల ఎన్నికలు

రేపల్లె డిసెంబర్ 14 జనం రిపోర్టర్: సాగునీటి సంఘాల ఎన్నికలలో భాగంగా మండలంలోని కూచినపూడి 256 నీటి సంఘాల ఎన్నికలు జరిగాయి ఎన్నికల అధికారి ఈవోపీఆర్డి రవిశంకర్ పర్యవేక్షణలో కూచినపూడి ఎస్పీ ఆర్ ఆర్ హై స్కూల్ లో శనివారం ఎన్నికలు ఏకగ్రీవంగా ప్రశాంతంగా జరిగాయి. నీటి సంఘం ప్రెసిడెంట్ గా కొలసాని శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ గా కేశన సురేంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు 12 టీసి నెంబర్లు ఎన్నుకోబడ్డారు. వీరికి నియామక పత్రాలను ఎన్నికల అధికారి రవిశంకర్ అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు నియోజకవర్గ యువత అధ్యక్షుడు కొలసాని రాము, నల్లపాటి ఎల్లయ్య టిడిపి నాయకులు వీరికి అభినందనలు తెలిపి పూలమాలలు దుశవాలతో ఘనంగా సత్కరించారు.

# వై ఎం సి ఏబృందంతణుకు వారి ఆధ్వర్యంలోకృప గాస్పెల్ చర్చికృష్ణవరం వాళ్లుపేదలకు ఉచితంగా దుస్తులు పంపిణీ





ఎటపాక డిసెంబర్ 14జనం రిపోర్టర్: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్ మండలాలపరిధిలోని గ్రామాలు. చింతలపాడు మధిమడుగు ఎర్రగలువ పాలమడుగు జల్లి వాగు కుసుమనపల్లి కృష్ణవరం తణుకు సువార్త టీం - ఆధ్వరంలో పంపిణీ చేయటం జరిగింది - సెక్రెటరీ ఎస్ వెంకటేశ్వర్లు టీ రాజసింగ్ ట్రెజరీ కె సుబ్బారావు కె శేఖర్ పాస్టర్ నాగేశ్వరరావు అలాగే సువార్త టీం యూత్ కృపా గాస్పెల్ చర్చ్ సంఘసభ్యులు అండ్ యూత్ ,మరియుపాస్టర్ ఉయిక పిటర్ సింగయ్యతదితరులుపాల్గొనడం జరిగింది

## బాధితునికి పదివేల రూపాయలు
# ఆర్థిక సాయం అందజేసిన బిజెపి నేత



ఆత్మకూర్ వనపర్తి డిసెంబర్ 14 జనం రిపోర్టర్: వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం తిప్పడంపల్లి గ్రామానికి చెందిన మారమోని కృష్ణ గుడిసె షార్ట్ సర్క్యూట్ వల్ల మొత్తం దగ్ధమైపోయింది. తన ఇంట్లో ఉన్న నిత్యావసర సరుకులు అన్నీ కూడా కాలిపోయాయి. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మక్తల్ నియోజకవర్గ బిజెపి నాయకులు కంబలాపురం రాము శనివారం కుటుంబ సభ్యులను పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదివేల రూపాయల ఆర్థిక సహాయని కుటుంబ సభ్యులకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం కృష్ణ కుటుంబాన్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో
# డైట్ మెనూ ప్రారంభోత్సవం




హసన్ పర్తి మండలం డిసెంబర్ 14 జనం రిపోర్టర్: మహాత్మా జ్యోతి బా పూలే బీసీ గురుకుల పాఠశాల, హనుమకొండ బాలుర నందు కొత్తగా పెరిగిన డైట్ మెనూ ప్రారంభం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏటిపి డిప్యూటీ వార్డెన్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు శ్రీ ఎస్ వెంకట ప్రసాద్ మాట్లాడుతూ న్యూ మెనూ డైట్ మెనూ గూర్చి విద్యార్థులకు అలాగే తల్లిదండ్రులకు పూర్తిగా అవగాహన పరిచారు విద్యార్థులు మంచిగా చదువుకొని మంచి ఉన్నత శిఖరాలను అవరోదించాలని ఉన్న ఊరికి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమం పెద్ద సంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనిఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎన్టీపీసీలో దళారులు, దందా....



రామగుండం /డిసెంబర్ 14(జనం రిపోర్టర్): రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ కమిటీ సమావేశం ఎన్టిపిసి సిఐటియు కార్యాలయం, ఆఫీసులో గీట్ల లక్ష్మారెడ్డి అధ్యక్షతన శనివారం జరిగింది. ఇందులో ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్టిపిసి తెలంగాణ ప్రాజెక్టులో కాంట్రాక్టర్ ఉద్యోగాల నియామకానికి మూడు నుండి ఐదు లక్షల రూపాయలు వసూలు చేసి, నిరుద్యోగ యువకులను మోసం చేస్తున్న దళారుల దందాను అరికట్టాలని డిమాండ్ చేశారు.ఈ దందాలో ఎన్టీపీసీ అధికారులు, కాంట్రాక్టర్లు, ఒక ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకుడి ప్రమేయం ఉన్నట్లుగా వార్తలు వస్తున్నాయి, దేశానికి వెలుగును ఇస్తున్న ఎన్టిపిసి లో ఇలాంటి చీకటి కోణాలను బహిర్గతం చేసి, దందా నడుపుతున్న దళారులను శిక్షించాలని, స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మిక సంఘాలతో ఎన్టీపీసీ యాజమాన్యం 2018లో చేసుకున్న ఒప్పందం లోని ప్రమోషన్ పాలసీని నేటి వరకు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని, అగ్రిమెంట్ ప్రకారం ఇవ్వవలసిన 1020 రూపాయల అలవెన్స్ ఇప్పటివరకు సిహెచ్ పి, టౌన్షిప్ లో పని చేస్తున్న కార్మికులకు అమలు చేయడం లేదని, టెండర్ మారిన ప్రతీసారి గేట్ పాస్ చేసే విషయంలో మెడికల్ ఫిట్నెస్ చెకప్ పేరుతో కార్మికులను మానసిక క్షోభకు గురి చేస్తున్నారని, ఎక్కడ లేని విధంగా 60 సంవత్సరాలు దాటిన కాంట్రాక్ట్ కార్మికులను ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్ లేకుండా తొలగిస్తున్నారని, బాధ్యతగల ప్రభుత్వ రంగ సంస్థ ఎన్టిపిసి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పట్ల ఇలాంటి నిర్లక్ష్య, మొండి వైఖరిని విడనాడాలని డిమాండ్ చేశారు. ఎన్టిపిసి యాజమాన్యం తన పద్ధతిని మార్చుకోకపోతే మొత్తం కాంట్రాక్ట్ కార్మిక సంఘాలను ఏకం చేసి,జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి నాంసాని శంకర్, డి, రాఘవరెడ్డి, ఎండి, యాకూబ్,కే, మల్లేష్, ఎండి,షమీం ఏ,శంకర్, కనకయ్య, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఇంధన పొదుపు దినోత్సవం

## ప్రిన్సిపాల్ ఆకు తోట శాంతరాం కర్ణ



హసన్ పర్తి మండలం డిసెంబర్ 14 జనం రిపోర్టర్: వరంగల్ నగర పరిధిలోని 66వ డివిజన్ ని సుజాత విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల యందు జాతీయ ఇంధన పొదుపు దినోత్సవ కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారావు కర్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మన దేశంలో డిసెంబర్ 14 జాతీయ ఇంధన పొదుపు దినోత్సవంగా జరుపుకుంటున్నామని బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ బి ఇ ఇ నిర్వహిస్తున్నదని తెలుపుతూ ఈ సంవత్సరము అంశము ఖర్చుతో కూడుకున్న ఇందన ఉత్పత్తి మరియు వనరుల సంరక్షణ అనే అంశంపై భారత ప్రభుత్వము కార్యక్రమం నిర్వహిస్తున్నదని తెలిపినారు. వాతావరణ మార్పులను తగ్గించే దిశగా సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని భవిష్యత్తు కోసం శక్తిని ఆదా చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతున్నది ఈ కార్యక్రమము బిఇఇ వారు 1991 వ సంవత్సరం నుండి నిర్వహించడం జరుగుతున్నది. 2030 నాటికి శక్తి వినియోగము మన దేశ అవసరాలకు రెట్టింపు కానున్న దృష్ట్యా శక్తి ఇంధనాన్ని పొదుపు



చేయాలని అందుకు ప్రజలను వృద్ధుల నుండి పిల్లల వరకు వారి భవిష్యత్తుకు రాబోయే పిల్లల భవిష్యత్తుకు ఇది ఎంతో ఆవశ్యకమని తెలిపినారు. మనదేశంలో ప్రధాన శక్తి వనరులైనటువంటి బొగ్గు కరిగిపోతున్నదని అంతేకాకుండా అత్యధిక ప్లాస్టిక్ వినియోగము అడవుల విధ్వంసము వరదల వలన నేల క్రమక్షం గురై వాతావరణంలో క్లోరోఫ్లోరో కార్బన్లు పెరిగి వాయు జలా భూమి కాలుష్యం ఏర్పడి ఉష్ణోగ్రతలు పెరిగిపోయి పర్యావరణపరంగా అనేక సమస్యలు ఏర్పడుతున్న సందర్భంలో సకాలంలో వానలు కురవక జల వనరులన్నీ ఎండిపోయి తద్వారా ఉత్పత్తి అయ్యే జలవిద్యుత్ శక్తి మరియు థర్మల్ విద్యుత్ శక్తి ఉత్పత్తి తగ్గిపోతున్నది. కాబట్టి మనము మన దేశ అవసరాల దృష్ట్యా భవిష్యత్తు తరాల దృష్ట్యా విద్యుత్ శక్తిని పొదుపుగా వాడుకోవాలని తెలిపినారు భారత ప్రభుత్వం కూడా ప్రత్యామ్నాయ ఇంధన వనరులైన సౌర మరియు పవన విద్యుత్ శక్తిని ప్రోత్సహిస్తూ ఉన్నది.సౌర శక్తిని ప్రోత్సహించడానికి సౌరాగర్ కార్యక్రమం ద్వారా గృహ వినియోగదారులకు సోలార్ పవర్ అందించడానికి నూతన పథకమును ప్రవేశపెట్టి సబ్సిడీ ద్వారా విద్యుత్ శక్తి తయారీకి ప్రోత్సహిస్తూ ఉన్నది. అంతేకాకుండా శక్తివంతమైన విద్యుత్ శక్తి ఆదా చేసే ఎల్ఈడి బల్బుల వినియోగాన్ని పెంచుతున్నది. కేవలం ఒక గంట సూర్య క్రాంతిని సమర్థవంతంగా ఉపయోగిస్తే ఒక సంవత్సర కాలం పాటు ప్రపంచానికి శక్తినిస్తుంది.ఇంతటి ముఖ్యమైనటువంటి విద్యుత్ శక్తిని ఆదా చేయడానికి మన ఇండ్లలో వృద్ధుల నుండి పిల్లల వరకు బల్బులు, ఫ్యాన్లు, కూలర్లు, రిఫ్రిజిరేటర్లు, ఏసీలు, టీవీలు, కంప్యూటర్లు అవసరమైతేనే వాడాలని తెలిపినారు పర్యావరణ పరిరక్షణ మరియు వాతావరణ మార్పులను తగ్గించడం పట్ల మన సమిష్టి బాధ్యతగా మనందరం ఈ జాతీయ ఇంధన పొదుపు దినోత్సవ సందర్భంగా ప్రతిజ్ఞ తీసుకోవాలని విద్యార్థులకు బోధించినారు.మన పాఠశాలలో పర్యావరణ మిత్ర యూనిట్ ఎన్జిసి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము జాతీయ ఇంధన పొదుపు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విద్యుత్ శక్తిని ఇతర శక్తి వనరులను ఆదా చేయడానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపినారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులచే "ప్రకాశవంతమైన రేపటి కోసం ఈరోజు శక్తిని ఆదా చేసుకుందాం అనే నినాదంతో ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ ,ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, ఏ వెంకట్,పి వెంకటేశ్వర్లు,ఈ ప్రవీణ్,రాధాకుమారి,సబిహా సుచిత్ర,ప్రవళిక,దేవిక, సంధ్య జి సంధ్య, వై అరుణ,డి గీత ఎల్ సరిత, కె లావణ్య,దేవిక భవాని, తదితరులు పాల్గొన్నారు

# నవాబుపేట్ మండల కేంద్రంలోని బిసి హాస్టల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఒకే విధమైన డైట్ ప్లాన్ ను ప్రారంభించినమండల తాసిల్దార్ జయరాం..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ డిసెంబర్ 14 (జనం రిపోర్టర్): తెలంగాణ రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కామన్ డైట్ ప్లాన్ ను తాసిల్దార్ జయరాం ప్రారంభించారు. ఆయన శనివారం హాస్టల్ను సందర్శించి సన్న బియ్యం నాణ్యతను తనిఖీ చేశారు తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. సంక్షేమ హాస్టల్లో 40 శాతం డైట్ చార్జీలు పెంచడం. 200 రూపాయలు కస్మెటిక్ చార్జీలు పెంచిన డైట్ మెనూ ప్రారంభించడం జరిగిందన్నారు విద్యార్థులు చక్కగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఉద్బోధించారు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాల దిశగా ముందుకు సాగాలన్నారు. అన్ని సంక్షేమ వసతి గృహాలు రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు వీలుగా ప్రభుత్వం కామన్ డైట్ ప్లాను ప్రారంభించిందని తెలిపారు... తద్వారా పిల్లలకు పూజకాలతో కూడిన బాలవర్తక ఆహారం అందించాలని, నవాబుపేట్ ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ హాస్టల్ తాలూకా ఆఫీసర్ భీమ్రావు, హాస్టల్ ఇన్చార్జ్ వార్డెన్ సుమలత, మండల కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకుడు తలారి ప్రభాకర్, మండల జూనియర్ అసిస్టెంట్ శ్రీశైలం,వాచ్మెన్ జనార్ధన్ సిబ్బంది హేమంత్, జయమ్మ,

కళాశాల విద్యార్థినిలు ఘనంగా స్వాగతం పలికారు.

కళాశాలలో కామన్ డైట్ ప్లాన్ ను లాంఛనంగా ప్రారంభించారు. స్టోర్ రూం ను సందర్శించి, సన్నబియ్యం, నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసన సభా పతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి గారు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 40 శాతం డైట్ చార్జీలు పెంచడం, 200 కస్మోటిక్ చార్జీలు పెంచిన డైట్ మెనూ ప్రారంభించడం జరిగిందన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఉద్బోధించారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, ఉన్నత లక్ష్యాల దిశగా ముందుకు సాగాలన్నారు. అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు వీలుగా ప్రభుత్వం కామన్ డైట్ ప్లాన్ ను ప్రారంభించిందని తెలిపారు.. తద్వారా పిల్లలకు పోషకాలతో కూడిన బలవర్ధక ఆహారం అందాలని, వారు మరింత మెరుగైన విద్యను అభ్యసించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి నా అంతటి వారు కావాలని సూచించారు. . తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటున్నామనే భావనను దరి చేరనివ్వకుండా ఏకాగ్రతతో చదువుకుని జీవితంలో స్థిరపడడం ద్వారా కన్నవారి కలలు నిజం చేయాలని, గురువులకు మంచి పేరు జిల్లాకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు అలరింపజేశాయి. విద్యార్థులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, తెలుగులో మరియు ఉర్దూలో ఇంగ్లీషులో మాట్లాడడం ఎవరికి సాధ్యం కాదని మైనార్టీ గురుకుల పాఠశాల బాలికలకే సాధ్యమని విద్యార్థులకు అభినందించారు. వికారాబాద్ జిల్లాలో ఏడు మైనార్టీ గురుకుల కాలేజీలు ఉన్నాయని, మీయొక్క సంకల్పంతో ముందుకు సాగాలని ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలను, 200 శాతం కాస్మొటిక్ చార్జీలను పెంచడం జరిగిందన్నారు పౌష్టికాప్రజప్రతినిదులు , విద్యార్థులు తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారుల రక్షణ చట్టం 2014
# న్యాయంగా దక్కాల్సిన హక్కుల కోసం పోరాడదాం




హసన్ పర్తి మండలం డిసెంబర్ 14 జనం రిపోర్టర్: భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం బి ఆర్ టి యు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం రోజున కాజీపేట ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఆర్ టి యు అధ్యక్షులు నాయిని రవి, చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు ఎండీ ఇస్మాయిల్ మీడియాతో మాట్లాడుతూ చిరు వ్యాపారులు ఎవరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన అవసరం లేదని అన్నారు. చిరు,వీధి వ్యాపారుల రక్షణ చట్టం 2014 ప్రకారం మనకు న్యాయంగా దక్కాల్సిన హక్కుల కోసం పోరాడుదాం అని పిలుపునిచ్చారు ఇటీవల కాలంలో ప్రభుత్వం, అధికారులు హనుమకొండ, కాజీపేట, వరంగల్ ప్రాంతాల్లో అధికారులు కూల్చిన చిరు, వీధి వ్యాపారుల దుకాణాలను పునర్ నిర్మించే వరకు పోరాడుతాం అని అన్నారు. గతంలో మాదిరిగా వీధి,చిరు వ్యాపారుల పక్షాన ప్రజాప్రతినిధులు నిలవాలని, వారి జీవితాలను రోడ్డున పడే విధంగా చర్యలు చేపట్టకూడదని కోరారు. గత ప్రభుత్వం మాదిరిగా చిరు, వీధి వ్యాపారులకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నగరంలో దాదాపు 20 వేల మంది చిరు,వీధి వ్యాపారులు ఉన్నారని, పాలకులు, ప్రభుత్వం, అధికారుల తీరుతో వారి కుటుంబాలు రోడ్డునపడేలా ఉన్నాయని తెలిపారు. చిరు వ్యాపారుల రక్షణ చట్టం 2014 ప్రకారం వ్యాపారాల నిర్వహణకు సౌకర్యాలు కల్పించాలని, లేని పక్షంలో అన్ని సంఘాలను కలుపుకొని అంచెలంచెలుగా ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ సందర్భంగా చిరు,వీధి వ్యాపార సంఘాల తరపున పలు డిమాండ్స్ చేశారు 1నగరంలో చిరు,వీధి వ్యాపారాల నిర్వహణకు అవసరమైన కేంద్రాలను ఏర్పాటు చేయాలి 2వర్తకులకు కావాల్సిన షెడ్లు వంటి మౌలిక వసతులు కల్పించాలి 3జీడబ్ల్యూఎంసీ అధికారులు చిరు,వీధి వ్యాపారులకు సర్టిఫికెట్లు, ఐడీ కార్డులు జారీ చేయాలి 4చిరు వ్యాపారుల, వీధి వర్తకుల కమిటీలను ఏర్పాటు చేసి వారి ద్వారా వృత్తి శిక్షణ తరగతులు నిర్వహించాలి 5.జిల్లా, నగర పరిధిలో ఉన్న చిరు వ్యాపారుల, వీధి వర్తకుల సమావేశాన్ని కలెక్టర్ గారి అధ్యక్షత నిర్వహించి, హక్కులను రక్షించాలి - చిరు వ్యాపారుల రక్షణ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి 6.చిరు వ్యాపారుల, వీధి వర్తకులకు ప్రభుత్వ బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించాలి సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు ఇంజాల మల్లేశం, రఘు, అరుణ్, శాంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఆశ వర్కర్ల
# బస్సు యాత్రను జయప్రదం చేయండి....

ఎం.రామాచారి సిఐటియు జిల్లా కోశాధికారి.




రామగుండం /డిసెంబర్ 14(జనం రిపోర్టర్): 2025 ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం రూపాయలు 18,000 ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, పిఎఫ్, ఈ ఎస్ ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యల పరిష్కారం కోరుతూ.. డిసెంబర్ 15 నుండి 31 వరకు జరిగే ఆశ వర్కర్ల బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ, రామగుండం, కుందనపల్లి , పెద్దంపేట గ్రామాల్లో బస్సు యాత్ర కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈనెల 15న. నిర్మల్ లో ప్రారంభమయ్యే బస్సు యాత్రను డిసెంబర్ 17న. పెద్దపల్లి జిల్లాకు రావడం జరుగుతుందని, ఆశాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం అని తెపిపారు.సందర్భంగా ఎం. రామాచారి మాట్లాడుతూ..ఈ బస్సు యాత్రలో రాష్ట్ర అధ్యక్షులు పి. జయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి ఆర్ నీలవేణి ఆరుగురు రాష్ట్ర నాయకత్వం ఉంటారు. ఆశాల శ్రమను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించాలని వారితోష్టకం కాదు కనీస వేతనం నిర్ణయించాలని ఆశలు చేస్తున్న పనులన్నింటినీ పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. సబ్ సెంటర్స్ క్లీన్ చేయడం బీపీ షుగర్ టెస్ట్ చేయడం డ్రైడే ,ఫ్రైడే, శుక్రవారం సభలు, కంటి వెలుగు సమగ్ర సర్వే ప్రజాపాలన సర్వేలు చేయడంతో పని భారం పెరిగింది, పెరుగు తున్న ధరలకు అనుకూలంగా పనికి తగ్గ వేతనం చెల్లించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# ఆటో లో అక్రమంగా రవాణా చేస్తున్న పిడిఎస్ రైస్ పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు.....



రామగుండం /డిసెంబర్ 14(జనం రిపోర్టర్): రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు సీఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో... టాస్క్ ఫోర్స్ ఎస్ఐ లచ్చన్న, టాస్క్ ఫోర్సు సిబ్బంది కలిసి మంచిర్యాల జిల్లా సీసీసి నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ కార్నర్ వద్ద, మంచిర్యాల నుండి చెన్నూర్ వైపుగా ఆటో టి.ఎస్15 టివి2214 ద్వారా అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తి ని అదుపులోకి తీసుకుని, ఆటోలో తరలిస్తున్న సుమారు 6 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. వాటి విలువ సుమారు 18,000/- రూపాయలు.నిందితుడి వివరాలు: వానరాసి అశోక్ వయస్సు 22 వృత్తి డ్రైవర్ , గ్రామం ఎన్టీఆర్ నగర్ మంచిర్యాల్.స్వాదినపరుచుకున్న 06 క్వింటాళ్ల పిడిఫ్ రైస్, ఆటో, నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం సీసీసి నస్పూర్ ఎస్ఐ కీ అప్పగించడం జరిగింది.

# చదువు తో భవిష్యత్తు లో ఏదైనా సాధించవచ్చు...

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి....

మంచిర్యాల డీసీపీ, ఏ.భాస్కర్...



రామగుండం /డిసెంబర్ 14(జనం రిపోర్టర్): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నూతన మెను పట్టిక విధానం లో విద్యార్థుల కు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలనే ఉద్దేశ్యం తో రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు ఆశ్రమ పాఠశాలలు మోడల్ స్కూల్స్ లలో కామన్ మెన్యూ కార్యక్రమం అమలు లో భాగంగా, మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి మెట్రిక్ ఎస్ సి బాయ్స్ హాస్టల్ బైపాస్ రోడ్, మంచిర్యాల లో హాజరై విద్యార్థుల తో మాట్లాడి, అనంతరం విద్యార్థులకు అందిస్తున్న ఆహారం పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ... విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ, మంచి నడవడికతో టీచర్ లు చెప్పే పాఠలు, మంచి విషయాలు శ్రద్ధ గా విని మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. జీవితంలో మంచిగా చదవడం వల్ల ఏదైనా సాధించవచ్చు అని, ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు అన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. సిబ్బంది తో మాట్లాడుతూ... పాఠశాల, రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా పరిశుభ్రత విషయం లో పలు జాగ్రత్తలు తీసుకోవాలని, వంటకు ఉపయోగించే నీటి ట్యాంక్ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోదరావు, స్కూల్ టీచర్స్, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# లేబాకను నారా లోకేష్ దత్తత తీసుకోవాలి

నందలూరు /డిసెంబర్ 14(జనం రిపోర్టర్): మండలంలోని లేబాక గ్రామపంచాయతీ ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దత్తత తీసుకొని అభివృద్ధి పరచాలని టిడిపి రాష్ట్ర నాయకులు ఆవుల బాలసుబ్రమణ్యం, లేబాక సర్పంచ్ లంకాయ గారి నరసయ్య విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని నారా చంద్రబాబు నాయుడు పేరుతో నిర్మించడం జరిగిందని అన్నారు. ఇక్కడి ప్రజలు తెలుగుదేశం పార్టీని అభిమానిస్తారని అన్నారు. నేడు జరిగిన నీటి సంఘం ఎన్నికలలో కూడా తెలుగుదేశం పార్టీ బలపరిచిన వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. గ్రామ పంచాయితీలో అన్ని రకాల సదుపాయాలను ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కడవకూటి సంజీవ రాయుడు, ప్రమోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ముత్తుకూరులో ఆయకట్ట ఎన్నికల ఏకగ్రీవం



గుడిబండ డిసెంబర్ 14 జనంరి పోర్టర్: మండలపరిధిలోని ముత్తుకూరు గ్రామంలో ఆయకట్ట ఎన్నికల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అధ్యక్షులుగా అంజనమ్మ,ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్,డైరెక్టర్లుగా అశ్వత్ నారాయణ,శాంతమ్మ,చిక్కిరప్ప, తిప్పేస్వామిలను,ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా తెదేపా మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, సత్య సాయిజిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్,మైనారిటీ నాయకుడు ఎ.షబ్బీర్ ఎన్నికైన వారికి పూలమాల శాలువాతో సత్కరించారు.

# లేబాకను నారా లోకేష్ దత్తత తీసుకోవాలి



నందలూరు, జనం రిపోర్టర్: మండలంలోని లేబాక గ్రామపంచాయతీ ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దత్తత తీసుకొని అభివృద్ధి పరచాలని టిడిపి రాష్ట్ర నాయకులు ఆవుల బాలసుబ్రమణ్యం, లేబాక సర్పంచ్ లంకాయ గారి నరసయ్య విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని నారా చంద్రబాబు నాయుడు పేరుతో నిర్మించడం జరిగిందని అన్నారు. ఇక్కడి ప్రజలు తెలుగుదేశం పార్టీని అభిమానిస్తారని అన్నారు. నేడు జరిగిన నీటి సంఘం ఎన్నికలలో కూడా తెలుగుదేశం పార్టీ బలపరిచిన వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. గ్రామ పంచాయితీలో అన్ని రకాల సదుపాయాలను ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కడవకూటి సంజీవ రాయుడు, ప్రమోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ కు 26 వేల వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ.ఇతర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలి....

**కెజిబివి ఐఎఫ్టీయు నాయకురాలు బి.నాగమణి డిమాండ్...**



**రామగుండం /డిసెంబర్ 14(జనం రిపోర్టర్):** పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ నాన్ టీచితంగ్ వర్కర్స్ కు కనీస వేతనాలను 26 వేల రూపాయలకు పెంచాలని, తెలంగాణ కెజిబివి ప్రగతిశీల నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఐఎఫ్టియు డిమాండ్ చేస్తూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాల కు పిలుపునివ్వడం జరిగింది. ఈ పిలుపులో భాగంగా, 14-డిసెంబర్-2024న.పాలకుర్తి మండలం లోని పుట్నూరు గ్రామం లోని.కస్తూర్బా గాంధీ పాఠశాల గేట్ ముందు కెజిబివి ఐఎఫ్టీయు ఆధ్వర్యంలో నాన్ టీచింగ్ వర్కర్స్ నిరసన తెలియా చేశారు. ఈ సందర్భంగా కెజిబివి నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్. నాయకురాలు బి. నాగమణి. మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం గడుస్తున్న నేటి వరకు కస్తూర్బా గాంధీ విద్యాలయాల లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ కు వేతనాలు పెంచే ఆలోచన చేయడం లేదని , కనీస వేతనం 26 వేలు ఉండాలన్నారు.సంవత్సరాల తరబడి పనిచేస్తున్న గుర్తింపు లేదని, ఉద్యోగ భద్రత లేదని, సమాన పనికి సమాన వేతనం అందడం లేదని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం లేవని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేవని ఆవేదన వ్యక్తం చేశారు.



కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానంతో ఈ విద్యాలయాల్లో మహిళలు వెట్టిచాకిరి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేజీబీవీ లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ అందరినీ రెగ్యులరైజేషన్ చేసి వేతనాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ఐఎఫ్టియు నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఐఎఫ్టీయు మండల నాయకురాలు జి. శారధ, పి. అంజలీ, పి. రాజ్యలక్ష్మి, డి. స్రవంతి, బి. శ్యామల, కె. రజిత, పి. రజిని, ఇ.స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ప్రశాంతంగా నీటి సంఘాల ఎన్నికలు



**నందలూరు /డిసెంబర్ 14(జనం రిపోర్టర్):** మండలంలో శనివారం నిర్వహించిన నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 13 నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించగా 12 చోట్ల ఏకగ్రీవంగా, ఒకచోట ఎన్నికలు జరిగాయి. నందలూరు కన్యక చెరువు నీటి సంఘం అధ్యక్షులుగా బుశెట్టి వెంకటసుబ్బయ్య ఉపాధ్యక్షులుగా షేక్ మస్తాన్ వల్లి, నల్ల తిమ్మయ్య గారి పల్లె స్ప్రింగ్ ఛానల్ కు అధ్యక్షులుగా దండు మల్లికార్జునెడ్డి ఉపాధ్యక్షులుగా గడికోట శ్రీనివాసులు రెడ్డి, చింతలకుంట మద్రివాను వంక కాలువ అధ్యక్షులుగా చింతం రెడ్డి సుబ్బారెడ్డి ఉపాధ్యక్షులుగా పప్పు రామచంద్రారెడ్డి, ఆడపూరు స్ప్రింగ్ ఛానల్ కు అధ్యక్షులుగా కొండూరు జయరామరాజు ఉపాధ్యక్షులుగా నాగిరెడ్డి సరస్వతమ్మ, పాటూరు ఎగువ కాలువ అధ్యక్షులుగా లగిడి శివ శంకర్ రాజు, ఉపాధ్యక్షులుగా ఏలుగు జయమ్మ, దిగువ కాలవకు అధ్యక్షులుగా సమ్మెట ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా నారాయణ, లేపాక చెరువు అధ్యక్షులుగా కడవకూటి తిరుపతయ్య ఉపాధ్యక్షులుగా పుల్లంపేట చంద్రయ్య, టంగుటూరు కొత్త కాలువ అధ్యక్షులుగా ముమ్మడి నరసింహారెడ్డి ఉపాధ్యక్షులుగా మామిళ్ళ చిన్నయ్య, సొంత కాలువ అధ్యక్షులుగా గాజుల వెంకట సుబ్బమ్మ ఉపాధ్యక్షులుగా మంచా లోకేశ్వరయ్య, కుందా నెల్లూరు స్ప్రింగ్ ఛానల్ అధ్యక్షులుగా ఆవుల పుల్లయ్య ఉపాధ్యక్షులుగా కడప పెంచలయ్య, వైసిపల్లె నామాల వంక అధ్యక్షులుగా మేడ నాగరాజమ్మ ఉపాధ్యక్షులుగా సాతుపల్లి పిచ్చిరెడ్డి, పొత్తపి స్ప్రింగ్ ఛానల్ కు అధ్యక్షులుగా మిరియాల విజయభాస్కర్ ఉపాధ్యక్షులుగా పోలారపు లక్ష్మయ్య నాయుడు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. నూకినేని పల్లె స్ప్రింగ్ ఛానల్ కు ఎన్నికలు జరుగగా అధ్యక్షులుగా గణపతి నరసింహులు ఉపాధ్యక్షులుగా చింతకాయల నరసింహులు ఎంపికయ్యారు.



# హలో మాల చలో గుంటూరు ని విజయవంతం చేయండి




(కనిగిరి డిసెంబర్ 14 జనం రిపోర్టర్ ): హలో మాల చలో గుంటూరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అఖిలభారత మాల సంఘాల జేఏసీ కన్వీనర్ యర్రజాల బాల నారాయణ, కనిగిరి మాలల ఐక్యవేదిక నాయకులు శాంతరాజు కోరారు.శనివారం కనిగిరి లోని మాలల కార్యాలయం నందు జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివారం గుంటూరులోని నల్లపాడు వద్ద నాలుగు గంటలకు జరగనున్న మాలల మహా గర్జనను విజయవంతం చేయాలని కనిగిరిలోని ఆరు మండలాల నుండి భారీ సంఖ్యలో మాలలు మాల రక్త బంధువులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. కనిగిరి నియోజకవర్గం నుండి 400 మంది ఈ కార్యక్రమానికి వస్తున్నారని అందుకు తగులు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ మహా గర్జన మాలల ఆత్మవిశ్వాసాలను పెంపొందించే విధంగా ఉండబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్ష కార్యదర్శులు కొటికల బాలబాదుర్ల, కోటపాటి రమణ,దమ్ము శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేట మండల కేంద్రంలోశ్రీ సద్గురు మాణిక్యప్రభు 159 జయంతి వేడుకలు

2024 డిసెంబర్ 11 బుధవారం నుండి 16 సోమవారం వరకు..!!

శ్రీ సద్గురుమాణిక్య ప్రభు జయంతి వేడుకలు

16వ తేదీన శ్రీ మాణిక్యప్రభు సంగీత దర్బార్ కార్యక్రమము

విశిష్ట అతిథిగా హాజరవుతున్న ఉమ్మెంతాల పీఠాధిపతులు

శ్రీవేంకటదాసు మహారాజ..!!

సోమయాగ గరుడ చయన యాజులు శ్రీ బాల మార్తాండ మహారాజు సర్వాధ్యక్షతన పూజోత్సవాలు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ డిసెంబర్ 14 (జనం రిపోర్టర్): నవాబుపేట మండల కేంద్రంలోని శ్రీసద్గురు మాణిక్యప్రభు జయంతి వేడుకలు ఘనంగా జరుగనున్నాయని ఆలయ ప్రధాన అర్చకులు అరవిందాచార్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమయాగ గరుడ చయన యాజులు శ్రీ బాల మార్తండ మహారాజు సర్వాధ్యక్షతన పూజోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయన్నారు. ప్రభునగర్ ( నవాబుపేట) లో గల దత్తాత్రేయుని మూడవ అవతారమైన శ్రీ సద్గురు మాణిక్య ప్రభు జయంతి వేడుకలను 2024 డిసెంబర్ 11 బుధవారం నుంచి 16వ తేదీ సోమవారం వరకు వైభవంగా జరుగనున్నాయన్నారు. మాణిక్య ప్రభువు గాధీ ( పీఠము) స్థాపించిన నాటి నుండి ఇది 84వ వార్షికోత్సవము అని ఆయన తెలిపారు. 11వ తేదీ మాణిక్య ప్రభువు 159వ పుణ్యతిథి ఆరాధనా పూజలతో ఉత్సవం ప్రారంభం కానున్నదన్నారు. ప్రతి రోజు ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సంపూర్ణ వైదిక పద్ధతిలో మాణిక్య ప్రభువు మహాపూజా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

**15వ తేదీ మాణిక్య ప్రభువు**

207 వజయంతి విశేష రాజోపచార సేవ, గోపాళకాల ఉత్సవం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఆంజనేయస్వామి ఊరేగింపు నిర్వహిస్తామని వెల్లడించారు. విశిష్ట అతిథిగా ఉమ్మెంతాల పీఠాధిపతులు శ్రీ వేంకటదాసు మహారాజు పాల్గొంటారని చెప్పారు.16 వతేదీ రాత్రి 9 గంటల నుంచి తెల్లవారు జామున 5 గంటల వరకు శ్రీమాణిక్యప్రభు సంగీత్ దర్బార్ కార్యక్రమము ఉంటుందన్నారు. దర్బారు ముగింపులో 17వ తేదీ ఉదయం 5 గంటలకు శ్రీ మహారాజు భక్తాదులకు దర్బారు ప్రసాదం అందజేయటంతో ఆరు రోజుల ఉత్సవం పూర్తి అవుతుందన్నారు. భక్తాదులు ఉత్సవంలో పాల్గొని ప్రభుదర్శనం చేసుకుని ప్రభు అనుగ్రహం పొందగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని వివిధ గ్రామం ప్రజలు హాజరయ్యి మాణిక్య ప్రభు జయంతి ఉత్సవాలను ఘనంగా జరపాలని గ్రామస్తులు తెలిపారు. జాతర ఉత్సవాలకు వికారాబాద్ నుండి శంకర్పల్లి వెళ్లే బస్సులు నవాబుపేట్ బస్టాండ్కు గంటకు ఒక బస్సు హాజరవుతున్నట్లు నవాబుపేట్ మాణిక్య ప్రభు కమిటీ సభ్యులు మరియు ఆర్టీసీ అధికారులు తెలిపారు.

# టీజీపీఎస్సీ గ్రూప్ -2 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 14 (జనం రిపోర్టర్): శనివారము కలెక్టరేట్ లోని కాన్ఫరెన్సు హాలు నుండి డిసెంబర్ 15, 16 తేదీల్లో నిర్వహించే గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్ లు, రూట్ ఆఫీసర్స్, ఇన్విజిలేటర్ లతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ జూం మీటింగ్ నిర్వహించారు. జిల్లాలో డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించేందుకు 30 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వికారాబాద్ రీజినల్ పరిదిలో 19, తాండూర్ రీజినల్ లో %శ్రీ%1 పరీక్ష కేంద్రాలలో మొత్తం 10381 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. వికారాబాద్ మండలంలో 14 పరీక్ష కేంద్రాలు, పూడూరు మండలం 1, పరిగి మండలం 4 పరీక్ష కేంద్రాల్లో అదేవిధంగా తాండూర్ మండలంలో 11 పరీక్ష కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా లో మూడు 4401,4402,4404 (పి డబ్ల్యు డి ) సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగందని తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఇన్విజిలేటర్ లు, శాఖపరమైన అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తమ విదులు నిర్వహించాలని, పరీక్ష పత్రాలను తీసుకువెళ్లేందుకు బందోబస్తు, ఎస్కార్టుతో తీసుకెళ్లాలని, పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విదించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో గ్రూప్ 2, పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం, పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. డిసెంబర్ 15వ తారీకు ఉదయం 10. నుండి 12. 30, వరకు, మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5.30 వరకు, డిసెంబర్ 16వ తారీకు ఉదయం,10 గంటల నుండి 12.30. వరకు, మధ్యాహ్నం 3. గంటల నుండి సాయంత్రం 5. 30 వరకు ఉంటుందని తెలిపారు. పరీక్ష హాల్లో పరీక్ష ప్రారంభానికి ముందే ఓఎంఆర్ షీట్ పై ఇన్విజిలేటర్ లు పరీక్షా రాసే అభ్యర్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఓఎంఆర్ షీట్ లో అత్యంత జాగ్రత్తగా అభ్యర్థులు వారి వివరాలను కేటాయించిన విధంగా పూర్తి చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని, గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు. పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అర్థగంటకోసారి బెల్ మోగుతుందని తెలిపారు. అదే విధంగా మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని తెలిపారు. సమావేశం లో అదనపు ఎస్పీ టి వి. హనుమంత రావు, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర, పబ్లిక్ సర్వీస్ రీజినల్ కోఆర్డినేటర్ లు నరేంద్ర కుమార్, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నెమత్ హాలీ, తహసీల్దర్లు, గ్రూప్ 2, పరీక్షల ప్రత్యేక అధికారులు, చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల కామన్ డైట్ మెన్ కార్యక్రమం...

**కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి...**



**రామగుండం/డిసెంబర్ 14(జనం రిపోర్టర్):** గోదావరిఖని రామగుండం నియోజకవర్గం ఉన్నటువంటి మహాత్మ జ్యోతిభా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల కామన్ డైట్ మెన్ ప్రారంభ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే అనివార్య కారణాల వలన హాజరు కానందున ఎమ్మెల్యే అదేశాలతో వారి ప్రతినిధిగా రామగుండం కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి పాల్గొని, కామన్ డైట్ మెన్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మహంకాళి స్వామి మాట్లాడుతూ... ఎమ్మెల్యే ఢిల్లీ లో ఉన్న కారణంగా ఈ కార్యక్రమంలో పాల్గొనలేకపోవడం జరిగిందఅని గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా 10 సంవత్సరాలుగా విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచమని అటు విద్యార్థుల తల్లిదండ్రులు, ఇటు రాజ్ ఠాకూర్ మేము అందరం ఆయాల్లా పోరాటం చేసినాం, అయినా కూడా విద్యార్థుల గురించి పట్టించుకున్న దాఖలు లేవు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల బౌసత్ కోసం, వారికి మెరుగైన విద్యను అందించేందుకు , విద్యార్థులు కేవలం విద్యపైన నే దృష్టి సారించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెస్ ఛార్జీలు భారీగా పెంచడం జరిగింది అని తెలియజేసారు. సంవత్సరా కాలంలోనే సుమారుగా 100 నుండి 200 ల శాతం చార్జీలు పెంచడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వనికి,పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలో బోధించే ఉపాధ్యాయుల కన్న మీరు ఉన్నతమైన వారు కాబట్టి, ఈ ప్రభుత్వం ఉద్యోగం సంపాదించి విద్యను అందిస్తున్నారు. ఉపాధ్యాయులకు నదొక సూచన మీరు శ్రద్ధగా బోధించి ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల కన్నా,మెరుగైన విద్యను అందిస్తున్న తరుణంలో మీకు శుభాకాంక్షలు.ఎమ్మెల్యే దృష్టికి సీసీ రోడ్డు సమస్య గురించి చెప్పడం జరిగింది , ఎమ్మెల్యే వెంటనే స్పందించి సీసీ రోడ్డు వేయడం జరిగింది. ఇంకా ఈ పాఠశాలకు సంబంధించిన ఎలాంటి సమస్య ఉన్న ఎమ్మెల్యే దృష్టికి తీసుకొనిరండి, రామగుండం లో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అన్ని రంగాల్లో విజయం సాధించడానికి, ఉత్సాహవంతులకు ఎమ్మెల్యే అనేక ప్రోత్సాహకాలు ఇవ్వనున్నారు కాబట్టి విద్యార్థులు ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు , విద్యార్థులు ఉపయోగించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.




# పేదల ఆకలి తీర్చే అన్న సూక్తం ప్రారంభం




వేటపాలెం డిసెంబర్ 14 (జనం రిపోర్టర్): మండల పరిధిలో ప్రధాన రహదారి నందు పాత మార్కెట్ వద్ద శనివారం హన్ డ్రేడ్ డ్రీమ్స్ ఆధ్వర్యంలో అన్న సూక్తం స్టాల్ ను చీరాల డిఎస్పి మొయిన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హన్ డ్రెడ్ డ్రీమ్స్ సంస్థ అధ్యక్షులు మనినేని కృష్ణ మాట్లాడుతూ ఈ సేవ సంస్థ ద్వారా పలు ప్రదేశాలలో నీరు పేద ప్రజలకు ఒక రూపాయికి భోజనం ద్వారా ప్రజలందరికీ భోజన వసతి కల్పించాలి అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం అన్నారు. చీరాల డిఎస్పి మొయిన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన సినిమా హీరో కృష్ణ ను అభినందించారు ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగాలని ప్రజల యొక్క సహాయ సహకారాలు సంస్థకు అందించాలని కోరారు. డిఎస్పీ మొయిన్ హీరో కృష్ణ మనీనేని చేతుల మీదగా నీరు పేద ప్రజలకు ఒక రూపాయితో భోజన ప్యాకెట్లను అందజేశారు ఈ కార్యక్రమంలో జెట్టి సినిమా హీరో కృష్ణ మనీనేని జెట్టి సినిమా డైరెక్టర్ సుబ్రహ్మణ్యం దేశాయిపేట మాజీ సర్పంచ్ నాసిక వీరభద్రయ్య బీరకా సురేంద్ర , బార్ కౌన్సిల్ అధ్యక్షులు గౌరవరపు రమేష్, కర్నేటి రవి, ప్రతి వెంకట సుబ్బారావు, దక్షిణామూర్తి మాస్టారు, అడ్వకేట్ గోపాలకృష్ణ అధ్యక్షులుగా వ్యవహరించారు




# ఎస్సై సాగర్ కి, ధన్యవాదాలు తెలిపిన నార్పల ప్రజానీకం

**నార్పల/డిసెంబర్ 14(జనం రిపోర్టర్):** పోలీసు డిపార్ట్మెంట్ వారికీ ధన్యవాదములు తెలిపిన నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు)

ఎట్టకేలకి డ్రైవర్ రాఘవ ఆచూకీ లభ్యమైంది!

నార్పల ఎస్సై సాగర్ పర్యవేక్షణలో ప్రత్యేక పోలీస్ టీం శ్రమల ఫలితంగా, డ్రైవర్ రాఘవను అనంతపురం నుంచి క్షేమంగా నార్పలకు పిలుచుకురావడం జరిగింది . పోలీసులు వేగంగా మూడు బృందాలుగా చోద్యం నిర్వహించి విజయవంతమైన పోలీసులకు ఆకుల బాబు ,ప్రశంసిస్తూ,కృతజ్ఞతలు తెలియజేసారు. రాఘవ తిరిగి రావడానికి శ్రమించిన ప్రతి ఒక్కరికి మరియు పోలీసుల సమర్ధత, కఠిన శ్రమ, సమయపాలన వల్ల ఈ కేసులో ముందడుగు సాధ్యమైందని ఆకుల విజయ్ కుమార్ (బాబు) అన్నారు.

# దూర ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించాలి




రేపల్లె డిసెంబర్ 14 జనం రిపోర్టర్: రేపల్లెడిపోనకు ఏ .అప్పలరాజు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ - ఆర్టీసీహౌస్, విజయవాడ వారు విజిట్ చేయడమైనది. వారితోపాటు ఎం .రవికాంత్ డి పీ టి ఓ/గుంటూరు వారు కూడా రావడమైనది.ఈ సందర్భంగా కార్మికుల ఉద్దేశించి సమయపాలన పై మాట్లాడుట జరిగినది. దూరప్రాంతం వెళ్ళు బస్సులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని అందువలన మధ్యలో ఉండే పికప్ పాయింటులో కొద్దిసేపు ఆపుకొని వెళ్ళుటకు అవకాశం ఉంటుందని తద్వారా రూట్ లో ఉన్న పాసింజర్లను ఎక్కువమందిని ఎక్కించుకొనుటకు అవకాశం - ఉంటుందని తెలియజేసినారు. సమయపాలన మాసోత్సవాలు ఒక నెల కాదని, అది నిరంతర ప్రక్రియ అని కావున అన్ని సర్వీసులు సమయపాలన పాటించాలని తెలియజేయడమైనది. ఈ సందర్భంగా ట్రాఫిక్ మరియు గ్యారేజ్ సిబ్బంది డిపో మేనేజర్ ఏ రాజశేఖర్ , ఎస్ డి బాజీ, ఏ సమతా రాణి, ఏ ఎం ఎఫ్ మరియు అన్ని యూనియన్ అసోసియేషన్ నాయకులు మరియు మీడియా సిబ్బంది పాల్గొనడం అయినది.


# ఎస్సై సాగర్ కి, ధన్యవాదాలు తెలిపిన నార్పల ప్రజానీకం,





**నార్పల/డిసెంబర్ 14(జనం రిపోర్టర్):** పోలీసు డిపార్ట్మెంట్ వారికీ ధన్యవాదములు తెలిపిన నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు) ఎట్టకేలకి డ్రైవర్ రాఘవ ఆచూకీ లభ్యమైంది! నార్పల ఎస్సై సాగర్ పర్యవేక్షణలో ప్రత్యేక పోలీస్ టీం శ్రమల ఫలితంగా, డ్రైవర్ రాఘవను అనంతపురం నుంచి క్షేమంగా నార్పలకు పిలుచుకురావడం జరిగింది . పోలీసులు వేగంగా మూడు బృందాలుగా చోద్యం నిర్వహించి విజయవంతమైన పోలీసులకు ఆకుల బాబు ,ప్రశంసిస్తూ,కృతజ్ఞతలు తెలియజేసారు రాఘవ తిరిగి రావడానికి శ్రమించిన ప్రతి ఒక్కరికి మరియు పోలీసుల సమర్ధత, కఠిన శ్రమ, సమయపాలన వల్ల ఈ కేసులో ముందడుగు సాధ్యమైందని ఆకుల విజయ్ కుమార్ (బాబు) అన్నారు.

## కంటెంట్ ఖండాలు దాటేలా యూట్యూబ్ కొత్త ఫీచర్




మీకు యూట్యూబ్ ఛానల్ ఉందా? మీ కంటెంట్‌ను వేరే భాషల్లో వినిపించాలనుకుంటున్నారా? ‘అవును.. కానీ, ఆ భాషలో అంతగా ప్రావీణ్యం లేదు’ అని అధైర్య పడకండి. యూట్యూబ్ మీలాంటి వారికోసం కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈమేరకు తన బ్లాగ్‌పోస్ట్‌లో వివరాలు వెల్లడించింది. సినిమాలే కాదు, భాష రాకపోయినా ఇకపై యూట్యూబ్ వీడియోలను ఖండాంతరాలను దాటించి ఎంచక్కా మీ కంటెంట్‌ను విదేశాల్లోని వారికి వినిపించవచ్చు. ఇందుకోసం యూట్యాట్ ‘ఆటో డబ్బింగ్’ ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చించి. ఈ ఫీచర్ వీడియోల్లోని వాయిస్‌ను ఆటోమేటిక్‌గా డబ్ చేసి వేరే భాషల్లోకి తర్జుమా చేసి వినిపిస్తుంది. దాంతో కంటెంట్ క్రియేటర్లు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా తమ వీడియోను ఇతర భాషల్లో పోస్ట్ చేసే వీలుంటుంది. స్లైడ్స్, వీడియో బిట్స్‌తో కంటెంట్ ఇచ్చేవారికి ఈ ఫీచర్ మరింత ఉపయోగపడుతుందని నిపుణులు తెలియజేస్తున్నారు.

### అన్ని భాషల్లోకి మారుతుందా..?



ప్రాథమికంగా ఇంగ్లిష్‌లోని వీడియో కంటెంట్‌ను ఫ్రెంచ్, జర్మన్, హిందీ, ఇండోనేషియన్, ఇటాలియన్, జపనీస్, పోర్చుగీస్, స్పానిష్ భాషల్లోకి ఆటోమేటిక్‌గా డబ్ చేసేలా ఈ ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. వీడియోలోని వాయిస్ పైన తెలిపిన ఏ భాషల్లో ఉన్నా ముందుగా ఇంగ్లిష్‌లోకి మారిపోతుంది. ఈ వీడియోపై ఆటో డబ్బ్‌డ్ అనే మార్కు ఉంటుంది. ఒకవేళ యూట్యూబ్ ఏఐ డబ్ చేసిన వాయిస్ వద్దనుకుంటే, ఒరిజినల్ వాయిస్ వినాలనిపిస్తే వీడియోపై ట్రాక్ సెలెక్టర్ ఆప్షన్ ఉపయోగించి అసలు వాయిస్‌ను వినొచ్చు. ప్రాథమికంగా ప్రస్తుతానికి పైన తెలిపిన భాషల్లోనే వాయిస్ డబ్ అవుతుంది. యూజర్ ఫీడ్‌బ్యాక్‌ను అనుసరించి ఇందులో మార్పులు చేసే అవకాశం ఉన్నట్లు యూట్యూబ్ తెలిపింది.

### ఎలా వినియోగించాలంటే..

కంటెంట్ క్రియేటర్లు వీడియో అప్‌లోడ్ చేయగానే యూట్యూబ్ ఆటోమెటిక్‌గా వాయిస్‌ని గుర్తించి అది సపోర్ట్ చేసే భాషల్లోకి కంటెంట్‌ను డబ్ చేస్తుంది. ఫైనల్‌గా అప్‌లోడ్ చేయడానికి ముందు రివ్యూ చేసుకోవచ్చు. యూట్యూబ్ స్టూడియోలోని లాంగ్వేజ్ సెక్షన్‌లో డబ్బ్‌డ్ వీడియోలు కనిపిస్తాయి. వైటీ స్టూడియోలోని ప్రతి వీడియోను నియంత్రించే అధికారం మాత్రం కంటెంట్ క్రియేటర్లకే ఉంటుంది.

### ఈ ఫీచర్ ఎప్పుడు పని చేయదంటే..

కొన్ని సందర్భాల్లో వాయిస్ క్లారిటీ లేకపోయినా, లేదంటే ఏదైనా కారణాలతో వాయిస్ గుర్తించలేకపోయినా డబ్బింగ్ పని చేయదని యూట్యూబ్ క్లారిటీ ఇచ్చింది. ఒకవేళ డబ్బింగ్ ఆప్షన్ వినియోగించుకోవాలంటే మాత్రం ఇంగ్లిష్ వాయిస్ క్లారిటీగా ఉండడంతోపాటు రికార్డింగ్ సమయంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా జాగ్రత్తపడడం ముఖ్యం. ఇప్పటివరకు ఇంగ్లిష్ కంటెంట్‌ను అప్‌లోడ్ చేసే రిజినల్ కంటెంట్ క్రియేటర్ల సంపాదన ఈ ఫీచర్‌తో పెరగబోతుందని నిపుణులు చెబుతున్నారు.

## తెలంగాణ ఉద్యమానికి ఆయువుపట్టే కళాకారులు : దరువు అంజన్న

నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు వచ్చేంత వరకు పోరాడుతా: దరువు అంజన్న -

పదేళ్ల కెసిఆర్ పరిపాలనలో కళాకారులకు అన్యాయం జరిగింది

- కళాకారుల బతుకులతో రసమయి చెలగాటమాడాడు:నేర్నాల కిషోర్.

- రేవంతన్న ప్రభుత్వం మాకు చేయూతని ఇస్తుందన్న ఆశాభావం మాలో ఉంది : అనుమోజ్ వెంకన్న.



కత్బుల్లాపూర్, 14 డిసెంబర్ (జనం న్యూస్ ): ప్రజల కొరకు పాటుపడే కళాకారులం పగలు రాత్రి వెన్నెలిచ్చే సూర్యచంద్రులం అంటూ పాటల పల్లకిలో 32 గంటల దగాపడ్డ కళాకారుల డప్పుల మోత అనే స్లోగన్ తో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కొనసాగిన ఈ సభ కళాకారుల ఆటపాటలతో దద్దరిల్లింది, తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులు నేర్నాల కిషోర్ ఆధ్వర్యంలో కొనసాగిన ఈ సభ కళాకారుల కన్నీళ్లను పంచుకుంది. రాష్ట్రం నలుమూలల 33 జిల్లాల నుండి విచ్చేసిన కళాకారులు తమ గోడును ఆటపాటల ద్వారా వెల్లడీసుకున్నారు, 20 ఏళ్ల తెలంగాణ కళాకారుల ఉద్యమం మట్టిలో పోసిన పన్నీర్ అయింది ఈ సందర్భంగా కవి, గాయకులు,ఓయూ జేఏసీ నేత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఏ కళాకారుని తట్టిన దుఃఖం తన్నుకొని వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు, గత 20 ఏళ్లుగా ఎన్నో ఎతలకు ఓర్చి తిన్నా తినకున్నా పోరాటాన్ని ముందుండి నడిపించిన కళాకారులు కెసిఆర్ ప్రభుత్వ హయాంలో న్యాయం జరగక కష్టాల పాలయ్యారని , తెలంగాణ వస్తే తమ బతుకుల్లో వెలుగులు వస్తాయని పరితపించిన కళాకారుల ఆశలు అడియాశలు అయ్యాయని 2015లో నేర్నాల కిషోర్,దరువు అంజన్న, బీసీ రామలింగం, విష్ణు కిషోర్, వడ్డేపల్లి శ్రీనివాస్, బోనాల ప్రకాష్, జంగు ప్రహ్లాద్ వంటి కళాకారుల ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం అరెస్టు చేసి మాపై కేసులు పెట్టి ఉద్యమాన్ని అణచివేసిందని అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి మాకు మద్దతు నుంచి భరోసా ఇచ్చి కాపాడారని, కాబట్టి ఆయనకు కళాకారుల బాధలు తెలుసు కాబట్టి ఇప్పుడు వారికి ఉద్యోగాలు కల్పించి వారి బతుకుకు భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.





తెలంగాణ సాంస్కృతి సారధిని తప్పుదారి పట్టించారు. తెలంగాణ సంస్కృతిక సారధిలో తమ ఇష్టం వచ్చిన వారికి ఉద్యోగాలు ఇచ్చారని,నిరుద్యోగ కళాకారుల తిరుగుబాటుతో నోటిఫికేషన్ వేసి తిరిగి ఆ పాత కళాకారులకె ఉద్యోగాలు కట్టబెట్టారని దుయ్యబట్టరు. సారధిలో కొంతమంది కళాకారులు ఉద్యోగం చేయకుండానే జీతాన్ని తీసుకుంటున్నారని చెప్పి ప్రశ్నించారు, కొంతమంది సారధి కళాకారులు బయట ప్రోగ్రామ్స్ చేస్తూ, డి పి ఆర్ ఓ ప్రోగ్రాం చేస్తూ, ప్రజా కళాకారుల పొట్టగొడుతున్నారని, అటువంటి ఆర్టిస్టుల పేర్లను తమ దృష్టికి తీసుకురావాలని వారిపై కఠినమైన చర్యలు తీసుకునే దిశగా ప్రయత్నము చేస్తామని అన్నారు, సారధిలో ఉన్న 200 మంది డబ్బింగ్ అండ్ ఫేక్ ఆర్టిస్టులను వెంటనే తొలగించి ప్రజాక్షేత్రంలో ఉన్నటువంటి నిజమైన కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

### కళాకారులందరూ ఏకదాటిపై నడవాలి

కళాకారులు అందరు కలిసి ఏకదాటిపై నడిచి ప్రభుత్వాన్ని ప్రశ్నించి ఉద్యమాన్ని ముందుకు నడపాలని ఆయన హితువు పలికారు. ఈ సందర్భంగా గత పది సంవత్సరాలుగా తన భుజంపై ఉద్యమాన్ని మోస్తున్న అనుమోజు వెంకన్నను అభినందించారు, మునుగోడు ఉప ఎన్నికల అప్పుడు టిఆర్ఎస్ వాళ్ళు 20 లక్షలు ఇస్తామని ఆశ చూపిన దాన్ని వెంకన్న తిప్పి కొట్టారని గుర్తు చేశారు.

### నిరుద్యోగుల ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

త్వరలో తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల రాష్ట్ర కమిటీ కార్యచరణ చేపట్టి రాష్ట్రంలో పర్యటిస్తుందని అన్నారు,ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొని ప్రసంగించారు.

# స్నానం చేయడం పాత ట్రెండ్! ఇలా మూడ్‌ని బట్టి..



అద్భుతమైన ఆవిష్కరణలకు ప్రసిద్ధి చెందిన జపాన్ తాజాగా వ్యక్తిగత పరిశుభ్రతకు సంబంధించి.. సరికొత్త ఎలక్ట్రానిక్ పరికరాన్ని ఆవిష్కరించింది. వామ్మో..! ఏంటిది అనుకోకండి. మామూలుగా మనమే స్నానం చేయడం అనేది పాత ట్రెండ్. దీన్ని కూడా మిషన్ సాయంతో తొందరగా పనికానిస్తే.. అనే వినూత్న ఆలోచనతో జపాన్ చేసిన ఆవిష్కరణ ఇది. ఒక్కమాటలో చెప్పాలంటే మనం బట్టలు ఉతికే వాషింగ్ మిషన్ మాదిరి “హ్యూమన్ వాషింగ్ మెషిన్” అన్నమాట. ఏంటీ మిషన్‌తో స్నానమా అని విస్తుపోకండి. ఇది వెల్‌నెస్‌ని దృష్టిలో ఉంచుకుని, అత్యాధుని ఫీచర్లతో రూపొందించారు. అసలేంటీ మిషన్ ? ఎలా పనిచేస్తుంది..? తదితరాల గురించి తెలుసుకుందామా..! ఈ “హ్యూమన్ వాషింగ్ మెషిన్”ని ఒసాకాకు చెందిన సైన్స్ కో కంపెనీ ఏఐ సాంకేతికతో రూపొందించింది. దీన్ని జపాన్‌లో మిరాయ్ నింగెన్ సెంటకుకిగా పిలుస్తారు. ఈ మిషన్ కేవలం 15 నిమిషాల్లోనే మనిషి శరీరాన్ని శుభ్రపరుస్తుందట. అలాగే మంచి విశ్రాంతితో కూడిన మానసిక ఆనందాన్ని అందిస్తుందట. దీంట్లో కేవలం స్నానమే కాదు మనసు రిలాక్స్ అయ్యేలా చక్కటి వేడినీళ్ల మసాజ్ వంటి అత్యాధునిక ఫ్యూచర్లు కూడా ఉన్నాయి. దీనిలో ఉండే ఏఐ సెన్సార్లు మానవుల బాడీ మూడ్ ఎలా ఉందో టెస్ట్ చేసి దానికనుగుణంగా నీటి ఉష్ణోగ్రత ఆటోమేటిక్‌గా సెట్ అవుతుందట. అలాగే మన భావోద్వేగా పరిస్థితికి అనుకుణంగా మంచి విజువల్స్‌ని కూడా ప్రొజెక్ట్ చేస్తుందట. కేవలం పరిశుభ్రత మాత్రేమ గాక మంచి వెల్‌నెస్ అనుభవాన్ని కూడా అందిస్తుందని ఈ ఒసాకా కంపెనీ చైర్మన్ యసుకి అయోమా చెబుతున్నారు. ముఖ్యంగా అత్యంత బిజీగా ఉండే వ్యక్తులకు ఈ మిషన్ చాలా సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు.

### ఇది కొత్తదేం కాదు..

ఇంతకు ముందే ఈ మానవ వాషింగ్ మిషన్‌ని రూపొందించారు. దీని తొలి వర్షన్‌ని 1970లో జపాన్ వరల్డ్ ఎక్స్‌పోలో సాన్యో ఎలక్ట్రిక్ కో పరిచయం చేసింది. అయితే అప్పట్లో ఇది ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నప్పటికీ..కమర్షియల్ ప్రొడక్ట్‌గా ప్రజల్లోకి బాగా వెళ్లలేదు. కానీ ప్రస్తుతం ఏఐ సాంకేతికతో కూడిన ఈ మిషన్‌ని అత్యాధునిక ఫ్యూచర్లతో డిజైన్ చేశారు. ఈ ప్రొడక్ట్‌ని పానాసోనిక్ హెూల్డింగ్స్ కార్పోరేషన్ కంపెనీ తీసుకురానుంది. ఈ ఏడాది ఒసాకా కన్సాయ్ ఎక్స్‌పోలో ఈ సరికొత్త సాంకేతిక హ్యూమన్ వాషింగ్ మిషన్‌ని ప్రదర్శించనున్నారు. అక్కడ దాదాపు వెయ్యిమందికి పైగా అతిథులు ఈ మిషన్ ఎలా పనిచేస్తుందో.. ప్రత్యక్షం అనుభవం ద్వారా తెలుసుకోనున్నారు. అలాగే ఈ మిషన్ పనితీరు వారెంటీల గురించి సంకిప్త సమాచారం గురించి వివరింనుంది సదరు కంపెనీ ఒసాకా. అయితే సదరు కంపెనీ దీని ధర ఎంతనేది ఇంక ధృవీకరించలేదు. కాగా, ఈ విషయం నెట్టింట తెగ వైరల్ అవ్వడంతో నెటిజన్లు ఆఖరికి వ్యక్తిగత శుభ్రతను కూడా హై-టెక్ లగ్జరీగా మార్చడం జపాన్‌కే చెల్లిందని ఒకరూ, ఇంత చిన్న పనికోసం అంతప్రయాస పడ్డారా మీరు అని మరొకరు కామెంట్ చేస్తూ పోస్టులు పెట్టారు.

# విస్తరిస్తున్న డేటా సెంటర్లు.. భారీగా పెట్టుబడులు



న్యూఢిల్లీ: దేశీయంగా విస్తరిస్తున్న డేటా సెంటర్ మార్కెట్ భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తోంది. ఆరేళ్ల వ్యవధిలో (2019-24) 60 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశ ఇన్వెస్టర్లు హామీ ఇచ్చారు. దీంతో 2027 ఆఖరు నాటికి ఈ విభాగంలోకి మొత్తం పెట్టుబడులు 100 బిలియన్ డాలర్ల స్థాయిని దాటిపోవచ్చనే అంచనాలు నెలకొన్నాయి. రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సీబీఆర్ఈ సౌత్ ఏషియా విడుదల చేసిన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. ‘భారత డేటా సెంటర్ మార్కెట్లో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అంతర్జాతీ య సంస్థలు, రియల్ ఎస్టేట్ డెవలపర్లు, ప్రైవేట్ ఈక్విటీ ఫండ్స్ గణనీయంగా ఇన్వెస్ట్ చేస్తున్నాయి‘ అని నివేదిక పేర్కొంది. పెట్టుబడుల హామీలు పొందిన రాష్ట్రాల్లో మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ, ఉత్తర్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ అగ్రస్థానాల్లో ఉన్నాయి.

### అసాధారణ వృద్ధి..

పెరుగుతున్న డిజిటల్ వినియోగం, ప్రభుత్వ తోడ్పాటు, దేశ విదేశ ఇన్వెస్టర్ల నుంచి పెట్టుబడుల దన్నుతో భారత డేటా సెంటర్ మార్కెట్ అసాధారణ వృద్ధిని నమోదు చేస్తోందని సీబీఆర్ఈ చైర్మన్ అన్షుమన్ మ్యాగజైన్ తెలిపారు. బీఎఫ్ఎస్ఐ, టెక్నాలజీ, టెలికమ్యూనికేషన్స్ రంగాల నుంచి డిమాండ్ నెలకొనడం, రాష్ట్రాల స్థాయిలో పాలసీలపరంగా ఇస్తున్న ప్రోత్సాహకాలు మొదలైనవి ఇందుకు దోహదం చేస్తున్నాయని వివరించారు.

### నివేదికలోని మరిన్ని ముఖ్యాంశాలు..

2025 ఆఖరు నాటికి భారత డేటా సెంటర్ సా మర్థ్యం 2,070 మెగావాట్ల స్థాయికి చేరు కోనుంది. ప్రస్తుతం ఇది 1,255 మెగావాట్లుగా ఉండగా, ఈ ఏడాది ఆఖరు నాటికి 1,600 మెగావాట్లకు చేరుకోవచ్చనే అంచనాలు ఉన్నాయి. డేటా సెంటర్ల సంఖ్యాపరంగా ముంబై అగ్రస్థానంలో ఉండగా చెన్నై, ఢిల్లీ-ఎన్‌సీఆర్, బెంగళూరు తర్వాత స్థానాల్లో ఉన్నాయి. దేశీయంగా మొత్తం డేటా సెంటర్ సామర్థ్యాల్లో 90 శాతం ఈ నగరాల్లోనే ఉన్నాయి. టెక్నాలజీ వినియోగం వేగవంతం కావడం, డిజిటల్ పరివర్తన, ఇంటర్నెట్ విస్తృతి పెరగడం, సానుకూల విధానాలు, (ఏఐ) ఆధారిత డేటా మొదలైనవి డేటా సెంటర్ల వృద్ధికి తోడ్పడగలవు. అలాగే ఈ విభాగానికి మౌలిక రంగం హోదా ఇవ్వడం సైతం ఇందుకు దోహదపడుతున్న కీలకాంశాల్లో ఒకటి. దీనితో ఆపరేటర్లు, డెవలపర్లకు ఒక సానుకూల వాతావరణం ఏర్పడింది. డిజిటల్ వ్యక్తిగత డేటా భ ద్రత చట్టం (డీపీడీపీఏ) అమలు అనేది చట్ట బద్ధమైన డేటా ప్రాసెసింగ్‌కు, సంబంధిత వర్గాల విశ్వాసాన్ని చూరగొనేందుకు దోహదపడింది.

# ఐటీ కంపెనీల స్టార్టప్ వేట!

ఏఐ, చిప్ డిజైన్, డేటా ఎనలిటిక్స్, క్లౌడ్ కంపెనీల కొనుగోలు

ఆదాయాలు, వేల్యుయేషన్లు పెంచుకోవడమే లక్ష్యం

టెక్నాలజీ అంతరాన్ని పూడ్చుకునే వ్యూహం...



ఇప్పుడు ఏ రంగంలో చూసినా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డేటా ఎనలిటిక్స్, క్లౌడ్ వంటి అధునాతన సాంకేతికతల వినియోగం అంతకంతకూ జోరందుకుంటోంది. ఈ అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ముందున్న ఐటీ కంపెనీలు.. ఆయా విభాగాల్లో తమ సామర్థ్యాలను వేగంగా పెంచుకోవడం కోసం స్టార్టప్ కంపెనీలను బుట్టలో వేసుకుంటున్నాయి. దేశంలో సెమీకండక్టర్ల (చిప్) తయారీ ఊపందుకోవడంతో



చిప్ డిజైన్, స్పేస్ టెక్నాలజీ పైగా దృష్టి సారిస్తున్నాయి. ఈ వేటలో యాక్సెంచర్, ఇన్ఫోసిస్, ఐబీఎంతో వంటి దిగ్గజాలతో పాటు మధ్య తరహా ఐటీ సంస్థలైన పర్సిస్టెంట్, సైయంట్, గ్లోబల్ లాజిక్ కూడా ముందు వరుసలో ఉన్నాయి. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీలో ప్రావీణ్యం కలిగిన చిన్న, స్టార్టప్‌లను దక్కించుకోవడం వల్ల ఐటీ కంపెనీల ఆదాయం, వేల్యుయేషన్లు కూడా పుంజుకోవడానికి వీలుంటుందని విశ్లేషకులు చెబుతున్నారు.

### జోరుగా.. హుషారుగా...

గత నెలలో బెంగళూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ యాజ్-ఎ-సర్వీస్ (సాస్) స్టార్టప్ ప్రెసింటోను ఐబీఎం కొనుగోలు చేసింది. ఇదే నెలలో హైదరాబాద్ ఐటీ ఇంజినీరింగ్ సర్వీసుల సంస్థ సైయంట్ అమెరికాకు చెందిన భారతీయ స్టార్టప్ అజిమత్ ఏఐలో 27.3 % వాటాను చేజిక్కించుకుంది. ఇందుకోసం దాదాపు 7.25 మిలియన్ డాలర్లను వెచ్చించింది. సెమీకండక్టర్ పరిశ్రమలో సైయంట్ సామర్థ్యాల విస్తరణకు ఈ కొనుగోలు దోహదం చేయనుంది. ఇక మరో మిడ్‌క్యాప్ ఐటీ కంపెనీ పర్సిస్టెంట్ సిస్టమ్స్... పుణేకు చెందిన డేటా ప్రైవసీ మేనేజ్‌మెంట్ సంస్థ ఆర్కాను రూ.14.4 కోట్లకు దక్కించుకోనున్నట్లు ప్రకటించింది. టాప్%-%2 ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ సైతం స్పేస్ టెక్ స్టార్టప్ గెలాక్స్‌ఐలో రూ.17 కోట్లు ఇన్వెస్ట్ చేసేందుకు ముందుకొచ్చింది. కంపెనీలో ఇన్నోవేషన్ ఫండ్‌లో భాగంగా ఈ పెట్టుబడి పెడుతోంది. తద్వారా ఆ స్టార్టప్‌లో 20 శాతం ఇన్ఫోసిస్‌కు చిక్కనుంది. మరో అగ్రగామి యాక్సెంచర్ ఈ ఏడాది జూలైలో చిప్ డిజైన్ స్టార్టప్ ఎక్సెల్‌మ్యాక్స్ టెక్నాలజీస్‌ను దక్కించుకుంది. ఫిబ్రవరిలో ఇన్ఫోగెయిన్ కూడా యూఎస్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న స్టార్టప్ ఇంపాక్టివ్‌ను కైవసం చేసుకుంది. బడా ఐటీ కంపెనీలు ఇప్పుడు స్టార్టప్ కంపెనీల వెంట పడుతున్నాయి. టెక్నాలజీ సామర్థ్యాలతో పాటు ఆదాయాలు, వేల్యుయేషన్లను పెంచుకోవడమే లక్ష్యంగా దేశీ స్టార్టప్ సంస్థల కొనుగోలుకు తెరతీశాయి. ఏఐ వంటి అధునాతన సాంకేతికతల్లో అంతరాన్ని పూడ్చుకోవడానికి కూడా ఈ వ్యూహం బాగానే పనిచేస్తోంది. మరోపక్క, నిధుల కటకటను ఎదుర్కొంటున్న స్టార్టప్‌లకు ఇది దన్నుగా నిలుస్తోంది.

### తాజా కొనుగోళ్లు ఇలా...

యాక్సెంచర్ - ఎక్సెల్‌మ్యాక్స్ (చిప్ డిజైన్) ఇన్ఫోసిస్ - గెలాక్స్‌ఐ (స్పేస్ టెక్) ఐబీఎం - ప్రెసింటో (సాస్) జోరియంట్ - మ్యాపిల్‌ల్యాబ్స్ (క్లౌడ్ మేనేజ్‌మెంట్) సైయంట్ - అజిమత్ ఏఐ (సెమీకండక్టర్) పర్సిస్టెంట్ సిస్టమ్స్ - ఆర్కా (డేటా ప్రైవసీ)




# థై థండర్ షో కోసం కియరా పాట్లు



కియారా అద్వానీ మోస్ట్ అవైటెడ్ 2025 మూవీ గేమ్ ఛేంజర్ లో నటిస్తోంది. మెగాపవర్‌స్టార్ రామ్ చరణ్ - శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ పాన్ ఇండియన్ చిత్రాన్ని దిల్ రాజు అత్యంత భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. సలార్- కల్కి 2898 ఏడి- దేవర- పుష్ప 2 .. వంటి భారీ చిత్రాలు వరుసగా పాన్ ఇండియా హిట్లు సాధించగా, ఇప్పుడు మళ్లీ అలాంటి రికార్డ్ బ్రేకింగ్ హిట్ సాధించాలని రామ్ చరణ్ హార్డ్ వర్క్ చేస్తున్నాడు. ఇలాంటి కీలక మూవీలో కియరా లక్కీ ఛాన్స్ అందుకుంది. సంక్రాంతి బరిలో గేమ్ ఛేంజర్ రిలీజ్ కి రానుండగా, కియరా ఇప్పటికే ప్రచారం కానిచ్చేస్తోంది. పనిలో పనిగా కియరా సోషల్ మీడియాల్లోను బిజీ బిజీగా ఉంది. తాజాగా హార్పర్స్ బజార్ ఇండియా డిసెంబర్ 2024 కవర్ షూట్‌లో పాల్గొంది. కియారా మైఖేల్ కోర్స్ ఫాల్ వింటర్ 2024 కలెక్షన్ నుండి డిజైనర్ దుస్తులు ధరించి కియరా ఇచ్చిన ఫోజులు ఇప్పుడు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ఇందులో ఫుల్ స్లీవ్‌లు, ఓపెన్ ఫ్రంట్ భారీ సిల్హౌట్, ఎంబ్రాయిడరీ బ్రాలెట్, హై-వెయిస్ట్ బికినీ బాటమ్స్‌లో అందంగా కనిపించింది. ఫోటోషూట్ ఆద్యంతం కియరా థై స్లిట్ ఎలివేషన్ ప్రధానంగా హైలైట్ అయింది. అయితే కియరా లేటెస్ట్ ఫోటోషూట్ చూశాక తన ఫంకీ హెయిర్ స్టైల్ తన లుక్ ని పూర్తిగా మార్చేసిందని వ్యాఖ్యానించారు. కొందరు అభిమానులు తమ ఫేవరెట్ ని గుర్తు పట్టలేకపోయామని, కన్ఫ్యూజ్ అయ్యామని కూడా కామెంట్లు చేస్తున్నారు. కొందరు అభిమానులు ఈ ఫోటోషూట్ ని దీపిక పదుకొనే గత ఫోటోషూట్ తో పోలి ఉందని విశ్లేషిస్తున్నారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. రామ్ చరణ్ సరసన గేమ్ ఛేంజర్ చిత్రంలో కియరా నటిస్తోంది. తదుపరి హృతిక్ రోషన్- ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2లోను నటిస్తోంది. YRF గూఢచారి విశ్వంలో కియరా మొదటి సారి నటిస్తోంది.



# సాంప్రదాయ చీర కట్టులో నిధి



నాగ చైతన్యతో కలిసి సవ్యసాచి సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన నిధి అగర్వాల్ ఆ వెంటనే అఖిల్ సినిమా మిస్టర్ మజ్ను సినిమాలో నటించిన విషయం తెల్సిందే. బ్యాక్ టు బ్యాక్ అక్కినేని బ్రదర్స్‌తో నటించడంతో మంచి గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ నిధి అగర్వాల్ టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్‌గా మాత్రం గుర్తింపు సొంతం చేసుకోలేక పోయింది. ఆ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరచినా నిధి అగర్వాల్‌కి ఆఫర్లు మాత్రం కంటిన్యూ అవుతూ వచ్చాయి. మిస్టర్ మజ్ను తర్వాత పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఇస్మార్ట్ శంకర్ సినిమాలో నటించే అవకాశం దక్కింది. రామ్ కి జోడీగా నటించిన ఇస్మార్ట్ శంకర్ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద ఇస్మార్ట్ శంకర్ సినిమా కమర్షియల్‌గా పెద్ద విజయాన్ని సొంతం చేసుకోవడంతో టాలీవుడ్‌లో నిధి అగర్వాల్ బిజీ అయ్యింది. తెలుగుతో పాటు తమిళ్‌లోనూ ఈమె నటించే అవకాశాలు సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకోలేక పోయినా తాజాగా పవన్ కళ్యాణ్‌కి జోడీగా హరి హర వీరమల్లు సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. ఆ సినిమాలో ఈ అమ్మడు రాజకుమారి పాత్రలో కనిపించబోతుంది. ఆ విషయాన్ని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. సినిమాలతో కాస్త తక్కువ కనిపించినా సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా సినిమాలు చేస్తూ కనిపిస్తూ ఉంది. అందంతో ఆకట్టుకోవడంతో పాటు తనకు ఉన్న ఆసక్తితో మోడలింగ్‌లోనూ రాణిస్తూ వస్తోంది. ఏ ఔట్ ఫిట్ ధరించినా భలే అందంగా కనిపించే నిధి అగర్వాల్ తాజాగా సాంప్రదాయబద్దమైన చీర కట్టులో కనిపించి ప్రతి ఒక్కరిని సర్‌ప్రైజ్ చేసింది. అందమైన పట్టు చీర కట్టులో నిధి అగర్వాల్ ఆకట్టుకుంది అంటూ అంతా కామెంట్స్ చేస్తున్నారు. అందంగా ఉన్న నిధి అగర్వాల్‌కి ఆశించిన స్థాయిలో ఆపర్లు రాకపోవడం విచారకరం అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ తో ప్రస్తుతం చేస్తున్న హరిహర వీరమల్లు సినిమా విడుదల తర్వాత కచ్చితంగా నిధి అగర్వాల్‌కి మంచి క్రేజ్ దక్కడం ఖాయం. సినిమాల్లో ఇక నుంచి బిజీ బిజీగా ఈ అమ్మడు నటించే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా యంగ్ హీరోలు, యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఈమె డేట్ల కోసం ఎదురు చూసే రోజు వస్తుంది అంటూ ఇలాంటి ఫోటోలు షేర్ చేసినప్పుడు ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. ముందు ముందు నిధి అగర్వాల్ ఇదే అందంతో సోషల్ మీడియాలో సందడి చేస్తే కచ్చితంగా మరిన్ని సినిమాలు, అదీ కాకుండా ప్రముఖ స్టార్స్‌కి జోడీగా నటించే అవకాశాలు రావచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.



# చీర కట్టులో నా సామిరంగ..!



కన్నడ ముద్దుగుమ్మ ఆషికా రంగనాథ్ క్రేజీ బాయ్ సినిమాతో హీరోయిన్‌గా పరిచయం అయ్యింది. కన్నడ సినిమాల్లో ఎక్కువగా నటించిన ఈ అమ్మడు తమిళ్‌లో మొదటి సారి పట్టతు ఆసరన్‌లో నటించింది. 2022లో వచ్చిన ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. కన్నడంలో దక్కిన స్టార్‌డం నేపథ్యంలో తమిళ్, తెలుగు సినిమా ఇండస్ట్రీల్లో ఆఫర్లు వచ్చాయి. తెలుగులో ఈ అమ్మడు ఎంట్రీ ఇచ్చిన సమయంలో మంచి హీరోయిన్‌గా పేరు దక్కించుకుంటుందని, వరుసగా ఆఫర్లు సొంతం చేసుకుంటుంది అంటూ అంతా భావించారు. తెలుగులో ఈఅమ్మడు నటించిన నాగార్జున 'నా సామిరంగ' సినిమా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్ అయ్యింది. అందుకే ఈ అమ్మడు మళ్లీ టాలీవుడ్‌లో కనిపించడం లేదు. కొన్ని సినిమా ఆఫర్లు వచ్చినా చిన్నా చితకా అనే ఉద్దేశ్యంతో తిరస్కరించిందని సమాచారం అందుతోంది. స్టార్ హీరో సినిమాలో ఛాన్స్ కోసం ఆషికా ఎదురు చూస్తుంది. ప్రస్తుతం ఇతర భాషల్లో రెగ్యులర్‌గా సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలతో పిచ్చెక్కిస్తోంది. ఇటీవల ఈ అమ్మడు షేర్ చేసిన సముద్రంపై షికారు ఫోటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి. ఇప్పుడు చీర కట్టులో ఈ అమ్మడి యొక్క ఫోటో షూట్ చూపు తిప్పుకోనివ్వడం లేదు. ఈ స్థాయి అందం ఆషికాకే సాధ్యం అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు తెర తీసే విధంగా ఈ అమ్మడి యొక్క చీర కట్టు ఫోటోలు ఉన్నాయి. చీర కట్టులో నడుము నాభి అందం చూపిస్తే ఆ ఫోటోలు వైరల్ అవుతాయి. కానీ ఆషికా నడుము కనిపించకుండానే, నాభి చూపించకుండానే వైరల్ అవుతోంది. కలర్‌ఫుల్ చీర కట్టుతో ఈ అమ్మడు ఓ రేంజ్‌లో ఆకట్టుకుంది. అన్ని వర్గాల వారిని మెప్పించే విధంగా ఈమె అందంగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉన్నారు. తెలుగులో మొదటి సినిమా నిరాశ పరచడంతో కనిపించకుండా పోయిన ఆషికా రంగనాథ్‌ను ప్రేక్షకులు మళ్లీ చూడాలని కోరుకుంటున్నారు. ముఖ్యంగా తెలుగులో ఈమెకు యంగ్ స్టార్ హీరోల సరసన ఆఫర్లు వస్తే చూడాలని, ఆమె ప్రతిభ, అందం ఆ సినిమాల్లో చూడాలని ఆశ పడుతున్న వారు చాలా మంది ఉన్నారు. ప్రస్తుతానికి కన్నడం, తమిళ్ సినిమాల్లో మాత్రమే నటిస్తున్న ఈ అమ్మడు ముందు ముందు మరిన్ని సినిమాలు చేస్తుందేమో చూడాలి.

# ప్రగ్యా కొత్త లుక్.. మతి చెడిపోవాలంతే

కంచె బ్యూటీ ప్రగ్యా జైశ్వాల్ కెరీర్ జర్నీ గురించి తెలిసిందే. తెలుగు, హిందీ సినీరంగాల్లో ఈ ముంబై భామ అలుపెరగని ప్రయత్నం చేస్తోంది. కానీ ఆశించిన విధంగా కెరీర్ షేపప్ అవ్వలేదు. పెద్ద స్టార్ అవ్వాలని కలలుగన్నా, మెగా ఫ్యామిలీ హీరోతో తెరంగేట్రం చేసినా కానీ ఎందుకనో ఈ బ్యూటీకి తెలుగు అగ్ర హీరోలతో అవకాశాలు రాలేదు. నందమూరి బాలకృష్ణ, సల్మాన్ ఖాన్ లాంటి స్టార్లు అవకాశాలు కల్పించినా కానీ, ఆ హీరోల క్రేజ్ ముందు ప్రగ్య ప్రదర్శనకు గుర్తింపు దక్కలేదు కారణం ఏదైనా కెరీర్ జర్నీలో ఈ భామ ఆశించిన రేంజును అందుకోలేకపోయింది. అయినా నిరాశ చెందక ప్రగ్యా నిరంతర ప్రయత్నాలు, పాజిటివిటీ ఎప్పుడూ అభిమానులను ఆకర్షిస్తాయి. పడిన చోటే వెతుక్కోవడం.. ఎప్పటికైనా జాక్ పాట్ తగులుతుందనే ఆశావాదం ప్రగ్యాలో పాజిటివిటీని గుర్తు చేస్తాయి. ఇప్పటికీ ఈ బ్యూటీ తెలుగు ఫిలిం సర్కిల్స్ లో అవకాశాల వేట సాగిస్తూనే ఉంది. ఒక్క ఛాన్స్ కోసం ప్రయత్నిస్తూనే ఉంది. మరోవైపు సోషల్ మీడియాల్లో నిరంతరం తన అభిమానులను యంగేజ్ చేయడంలో ప్రగ్య దూకుడుగా వ్యవహరిస్తోంది. ప్రగ్య నిరంతర బోల్డ్ ఫోటోషూట్లు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ఇదే కేటగిరీలో ఇప్పుడు మరో బోల్డ్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. ప్రగ్య అల్ట్రా స్టైలిష్ డిజైనర్ లుక్ తో మతులు చెడగొడుతోంది. ఈ ఫోటోషూట్ ని ఇన్ స్టాలో షేర్ చేసిన ప్రగ్య "నేను నా దుస్తులతో ఆడుకోవటాన్ని ఆనందించానని మీరు చెప్పలేరా?" అంటూ టీజ్ చేసింది. ITA అవార్డుల కోసం ఈ దుస్తులను ధరించినట్టు తెలిపింది. ఏ%ఖఅంప్త్రఅఝుజ% స్టైలింగ్ చేసారని తెలిపింది. ప్రస్తుతం ఈ కొత్త లుక్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. ప్రగ్య 2024 ఆగస్టులో విడుదలైన 'ఖేల్ ఖేల్ మై' చిత్రంలో కనిపించింది. కానీ అక్షయ్ కుమార్, వాణి కపూర్, తాప్సీ లాంటి స్టార్ల నడుమ ఈ అమ్మడికి అంతగా గుర్తింపు దక్కలేదు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com